Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
23-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 70

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## దావోస్‌లో కుదిరిన ఒప్పందం.. రూ. 45,500 కోట్ల పెట్టుబడి

సన్ పెట్రో కెమికల్స్ ఎండీ దిలీప్ సాంఘ్వీని సన్మానిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో మంత్రి శ్రీధర్‌బాబు

- సన్ పెట్రో కెమికల్స్ సంసిద్ధత.. దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం
- రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులతో పాటు 3 చోట్ల భారీ పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులు నెలకొల్పనున్న సంస్థ
- నిర్మాణ దశలోనే సుమారు 7 వేల ఉద్యోగాలకు అవకాశం
- సుస్థిర ఇంధన వృద్ధి లక్ష్య సాధనలో ఓ మైలురాయి: సీఎం రేవంత్
- రూ.10 వేల కోట్ల పెట్టుబడికి 'కంట్రోల్ ఎస్'తో మరో ఎంవోయూ

హైదరాబాద్: దావోస్ వేదికగా జరుగుతున్న ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సమావేశాల్లో తెలంగాణ రూ.45,500 కోట్ల భారీ పెట్టుబడిని సాధించింది. దేశంలో ఇంధన రంగంలో పేరొందిన సన్ పెట్రో కెమికల్స్ రాష్ట్రంలో ఈ మేరకు పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వచ్చింది. బుధవారం సన్ పెట్రో ఎండీ దిలీప్ సాంఘ్వీతో సీఎం రేవంత్‌రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చర్చల నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది.

2లో

# బిల్‌గేట్స్‌కు బాబు ఆహ్వానం

**ఆరోగ్యం, విద్య ఆవిష్కరణలకు ప్రాధాన్యం.. ఏఐ వర్సిటీ సలహా మండలిలో చేరండి**

- గేట్స్ ఫౌండేషన్ భాగస్వామ్యం కోసం ఆంధ్రప్రదేశ్ ఎదురు చూస్తోంది
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ డయాగ్నస్టిక్స్ పెట్టండి
- మైక్రోసాఫ్ట్ అధినేతను కోరిన సీఎం
- ఐటీ అభివృద్ధికి సహకరించండి
- గేట్స్ ఫౌండేషన్ కార్యక్రమాలకు ఏపీని గేట్‌వేగా నిలపండి
- బిల్‌గేట్స్‌తో భేటీలో మంత్రి లోకేశ్
- చాలాకాలం తర్వాత చంద్రబాబును కలవడం ఆనందంగా ఉందన్న గేట్స్



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య, విద్య ఆవిష్కరణల కేంద్రంగా మార్చేందుకు సహకరించాలని ప్రపంచ ఐటీ దిగ్గజం, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఏపీలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్, డయాగ్నస్టిక్స్‌ను ప్రారంభించాలని, ఈ కేంద్రం ప్రజలకు అధునాతన ఆరోగ్య సదుపాయాలు అందించేలా తీర్చిదిద్దాలన్నారు. దావోసలో బిల్‌గేట్స్‌తో సీఎం చంద్రబాబుతో పాటు రాష్ట్ర ఐటీ మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. బుధవారం దావోస్ ప్రొమెనేడ్ మైక్రోసాఫ్ట్ కేఫ్‌లో ఈ భేటీ జరిగింది. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్నప్పుడు తమపై నమ్మకంతో మైక్రోసాఫ్ట్ ఐటీ కేంద్రాన్ని నెలకొల్పడంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయిన విషయాన్ని బిల్‌గేట్స్‌కు చంద్రబాబు గుర్తుచేశారు. ఏపీలో ఏర్పాటు చేయనున్న కృత్రిమమేథ యూనివర్సిటీ సలహాదారుల మండలిలో భాగస్వామ్యం కావాలని గేట్స్‌ను చంద్రబాబు ఆహ్వానించారు. అంతర్జాతీయ ఆవిష్కరణలను స్థానికంగా వినియోగించుకునేలా బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ ద్వారా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్‌కు దక్షిణాది రాష్ట్రాలకు ఏపీని ముఖద్వారంగా చేసుకునేందుకు పూర్తిగా సహకరిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్ర పురోగతిలో బిల్ మిలిందా గేట్స్ భాగస్వామ్యం కోసం ఏపీ ఎదురు చూస్తోందన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని మంత్రి లోకేశ్ బిల్‌గేట్స్‌ను కోరారు.

2లో



## హైకోర్టుకు కొత్తగా.. నలుగురు జడ్జీలు

**సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసులకు రాష్ట్రపతి ముర్ము ఓకే**

హైదరాబాద్: రాష్ట్ర హైకోర్టుకు నలుగురు అదనపు న్యాయమూర్తులను నియమిస్తూ సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులకు

2లో

## 10 రోజులు.. 10 కోట్లు

**మహా కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు**



## ఒక రైలు దిగి.. మరో రైలు కింద నలిగి.. 12 మంది దుర్మరణం



**పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలు చక్రాల వద్ద నిప్పురవ్వలు.. అగ్నిప్రమాదం అంటూ వదంతులు**

- చైన్ లాగి కిందకు దిగిన 50 మంది..అటుగా వచ్చిన కర్ణాటక ఎక్స్‌ప్రెస్ ఢీ
- 12 మంది అక్కడికక్కడే మృతి.. ఛిద్రమైన శరీరాలు
- మరో 10 మందికి గాయాలు
- ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి.. మహారాష్ట్ర జాల్గావ్‌లో ఘటన

2లో

ముంబై, జనవరి 22: మహారాష్ట్రలోని జల్గావ్ జిల్లా పరందా రైల్వే స్టేషన్ సమీపంలో ఘోరం జరిగింది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణిస్తున్న కొందరు ప్రయాణికులు బోగీకి నిప్పంటుకుందనే వదంతులతో కిందకు దూకారు. అటుగా వచ్చిన కర్ణాటక ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో



## రాజకీయం లేదు.. రైతు సంక్షేమం కోసమే

- రేవంత్ అనాలోచిత నిర్ణయాల వల్లే రైతుల ఆత్మహత్యలు: కేటీఆర్
- ఈ నెల 24 నుంచి బీఆర్ఎస్ అధ్యయన కమిటీ పర్యటన
- గ్యారంటీల అమలుపై గ్రామసభల్లో జనం నిలదీస్తున్నారు



హైదరాబాద్: రాష్ట్రంలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతు ఆత్మహత్యలపై తమ పార్టీ వేసిన అధ్యయన కమిటీ వెనుక రైతు సంక్షేమం తప్ప ఎలాంటి రాజకీయం లేదన్నారు.

2లో

## టీపీసీసీ సెర్చ్ ఆపరేషన్!

- అధికార, పార్టీ పదవులకు సమర్థుల కోసం అన్వేషణ
- 70 వరకు నామినేటెడ్ పోస్టులు ఖాళీ
- పీసీసీ కీలక పదవులకు 100 మంది నేతల అవసరం
- సామాజిక, ప్రాంతీయ సమీకరణల ఆధారంగా కసరత్తు
- ఈ నెలాఖరు నాటికి భర్తీ చేయాలని ఏఐసీసీ ఆదేశం




2లో



## పంచాయతీ ప్రక్షాళన

- ఒకే గొడుగు కిందకు వ్యవస్థలు
- జిల్లాల్లో ఒకే చోట కార్యాలయాలు
- సంస్కరణలకు సంఘాలు ఓకే.. ఏకగ్రీవ ఆమోదం

అమరావతి: రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖను ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.



## హైకోర్టుకు కొత్తగా.. నలుగురు జడ్జీలు

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను కేంద్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. సిటీ సివిల్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి రేణుక యార, సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జి నర్సింగ్‌రావు నందికొండ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ తిరుమలాదేవి ఈద, హైకోర్టు రిజిస్ట్రార్ (అడ్మినిస్ట్రేషన్) మధుసూదన్‌రావు బొబ్బిలి రామయ్య పేర్లను ఈ నెల 11న ఢిల్లీలో భేటీ అయిన సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. వీరంతా 2012లో జిల్లా జడ్జిలుగా ఎంపికైనవారు కావడం గమనార్హం. కాగా న్యాయాధికారుల కోటాలో వీరి ఎంపిక జరిగింది. తిరుమలాదేవి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి 2026 జూన్ 1 వరకు హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా కొనసాగుతారని ఉత్తర్వుల్లో కేంద్రం పేర్కొంది. మిగతా ముగ్గురు రెండేళ్లు అదనపు న్యాయమూర్తులుగా విధులు నిర్వహిస్తారని.. ఆ తర్వాత శాశ్వత న్యాయమూర్తులుగా బాధ్యతలు చేపడతారని స్పష్టం చేసింది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ ఈ నెల 25న కొత్త న్యాయమూర్తులతో ప్రమాణం చేయించనున్నారు. హైకోర్టు మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 42 కాగా, ప్రస్తుతం 26 మంది ఉన్నారు. ఈ నలుగురితో కలిపి జడ్జిల సంఖ్య 30కి చేరింది. ఇంకా 12 ఖాళీలు ఉండగా, వీటి భర్తీ కోసం న్యాయవాదులు ఎదురుచూస్తున్నారు.

## 10 రోజులు..10 కోట్లు

న్యూఢిల్లీ/మహాకుంభ్ నగర్: ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో 10 రోజుల్లోనే ఏకంగా 10 కోట్లమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. త్రివేణి సంగమ స్థలికి భక్తులు బారులు తీరుతున్నారు. కుంభమేళాకు చేరుకోవడానికి రైళ్లు, విమానాలపై ఆధారపడుతున్నారు. వెయ్యికి పైగా రైళ్ల రాకపోకలు సాగిస్తున్నా భక్తులకు ఇక్కట్లు తప్పడంలేదు. ప్రతి రైల్లోనూ చాంతాడంత వెయిటింగ్ లిస్టులు ఉంటున్నాయి. జనరల్ బోగీల పరిస్థితైతే వర్ణనాతీతం! ఒక్కో రైలుకు నాలుగైదు చొప్పున జనరల్ బోగీలున్నా అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి! ఢిల్లీ, ముంబై, బెంగళూర్ వంటి నగరాల నుంచి విమాన సర్వీసులు ప్రయాణికుల అవసరాలకు ఏమాత్రం చాలడం లేదు. పైగా అప్పటికప్పుడు ప్రయాణ వేళలు మార్చడం, టికెట్ ధరలను విపరీతంగా పెంచడంతో బెంబేలెత్తిపోతున్నారు. కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించే విషయంలో పలు అంశాలు దృష్టిలో పెట్టుకోవాలని వేద పండితులు సూచిస్తున్నారు. కుంభమేళాలో స్నానం మనసులోని మాలిన్యాన్ని తొలగించుకోవడానికని గుర్తుంచుకోవాలి. స్నానం ఆచరించే ముందు సంగమ జలాన్ని చేతుల్లోకి తీసుకుని ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. మేళాలో తొలి స్నానం క్షేమం కోసం, రెండోది తల్లిదండ్రుల పేరుతో, మూడోది గురువు పేరుతో ఆచరించాలి. త్రివేణి సంగమ పవిత్ర జలాన్ని ఇంటికి తెచ్చుకోవాలి.

## టీపీసీసీ సెర్చ్ ఆపరేషన్!

హైదరాబాద్: పార్టీ, ప్రభుత్వ పదవుల భర్తీ ప్రక్రియ టీపీసీసీకి కత్తిమీద సాములా మారింది. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, కమిషన్ల సభ్యులు, ఏఐసీసీ కార్యదర్శులు, ఎమ్మెల్సీ పదవులకు సమర్థుల కోసం ఏఐసీసీ, పీసీసీ అన్వేషిస్తున్నాయి. పార్టీ కార్యవర్గంతో పాటు నామినేటెడ్ పోస్టులను ఈ నెలాఖరు నాటికి భర్తీ చేయాలన్న ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈసారి టీపీసీసీ కార్యవర్గాన్ని ఆచితూచి ఎంపిక చేయాలని ఏఐసీసీ, టీపీసీసీ భావిస్తున్నాయి. పీసీ సీకి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లను నియమిస్తా రని తెలుస్తోంది. పీసీసీ అధ్యక్షుడిగా బీసీ నేత ఉన్నందున, రెడ్డి సామాజిక వర్గానికి వర్కింగ్ ప్రెసిడెంట్ (ఆర్గనైజేషన్) ఇస్తారని, మరో మూడు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల నేతలకు ఇస్తారనే చర్చ జరుగుతోంది.

## ఒక రైలు దిగి.. మరో రైలు కింద నలిగి..
## 12 మంది దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

12 మంది అక్కడికక్కడే మృతిచెందగా.. 35 మంది గాయపడ్డారు. వీరిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల్లో ఓ బాలుడు, ముగ్గురు మహిళలున్నారు. ఈ ఘటనపై జల్గావ్ ఎస్పీ డాక్టర్ మహేశ్వర్‌రెడ్డి 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయన అందజేసిన వివరాల ప్రకారం.. జల్గావ్ నుంచి బయలుదేరిన పుష్పక్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 5 గంటల సమయంలో పరందా స్టేషన్ సమీపానికి రాగానే.. జనరల్ బోగీ చక్రాల వద్ద నిప్పురవ్వలు వచ్చి, పొగ రేగింది. దీంతో.. ఓ ప్రయాణికుడు "బోగీకి నిప్పంటుకుంది" అంటూ అరిచాడు. అది విని కంగారు పడ్డ ప్రయాణికులు చైన్ లాగారు. రైలు ఆగడంతో సుమారు 50 మంది ప్రయాణికులు రైలులోంచి కిందకు దిగారు. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ సరిగ్గా ఓ భారీ కల్వర్టు వద్ద ఆగడంతో.. ఒకవైపు సేఫ్టీవాల్, లోయను తలపించే కాలువ.. మరోవైపు రెండో ట్రాక్ ఉన్నాయి. దీంతో.. ప్రయాణికులు ట్రాక్ ఉన్న వైపు దిగి.. నిప్పురవ్వలు వచ్చిన ప్రాంతాన్ని పర్యవేక్షిస్తూ.. అక్కడే నిలబడ్డారు. అంతలో మృత్యుశకటంగా కర్ణాటక ఎక్స్‌ప్రెస్ వారు నిలబడ్డ ట్రాక్ వైపు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో దూసుకువచ్చింది. ప్రయాణికులు తేరుకుని, పక్కకు తప్పుకొనేలోపే.. ట్రాక్‌పై ఉన్నవారిని ఢీకొంటూ.. వారిని కొంత దూరం ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో 12 మంది అక్కడికక్కడే మృతిచెందారు. మృతుల్లో పదేళ్ల వయసున్న ఓ బాలుడితోపాటు.. ముగ్గురు మహిళలున్నారు. మరో 10 మందికి గాయాలయ్యాయి. మిగతావారు జరిగిన దారుణాన్ని అర్థం చేసుకునేలోపు.. మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. పలు మృతదేహాల చేతులు, కాళ్లు తెగి.. రక్తపు ముద్దలు ట్రాక్‌పై దర్శనమిస్తూ.. బీభత్సమైన దృశ్యాలు కనిపించాయి. పోలీసులు కూడా తొలుత 11 మంది మృతిచెందారని భావించారు. అయితే.. ఆస్పత్రిలో శరీర భాగాలను మృతదేహాల వారీగా జతచేయగా.. 12 మంది చనిపోయినట్లు తేలిందని ఎస్పీ మహేశ్వర్‌రెడ్డి వివరించారు. క్షతగాత్రులను పచోరాలోని బృందావన్ ఆస్పత్రికి తరలించారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని మహారాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. సంఘటనాస్థలిని జల్గావ్ ఎంపీ స్మితావాఘ్, మాజీ ఎంపీ ఉన్మేశ్‌పాటిల్, జిల్లా కలెక్టర్ ఆయుష్ ప్రసాద్, ఐజీ దత్తాత్రేయ కరాలే సందర్శించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. అగ్నిప్రమాదమేమీ జరగలేదని, కేవలం వదంతులతోనే దారుణం జరిగిందన్నారు. మృతులంతా జనరల్ కంపార్ట్‌మెంట్‌లో ప్రయాణిస్తున్నవారేనని వివరించారు. ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఘటన సమాచారం అందగానే ఎనిమిది అంబులెన్స్‌లను పంపించాం. మంత్రి గిరీశ్ మహాజన్, ఇతర అధికారులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. క్షతగాత్రులకు ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో మెరుగైన చికిత్స అందిస్తున్నాం" అని ఎక్స్‌లో పోస్టు చేశారు. మహారాష్ట్ర సర్కారు తరఫున మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందిస్తామన్నారు.

# బిల్‌గేట్స్‌కు బాబు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

ఏపీలో ఏర్పాటు చేయబోతున్న ప్రపంచ స్థాయి ఏఐ యూనివర్సిటీ సలహా మండలిలో భాగస్వామ్యం కావాలని గేట్స్‌ను ఆహ్వానించారు. ఆఫ్రికాలో హెల్త్ డ్యాష్ బోర్డుల తరహాలో ఏపీలోనూ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎకో సిస్టమ్‌ను ఏర్పాటు చేయడానికి బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ తరఫున నైపుణ్య సహకారాన్ని అందించాలని కోరారు. ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా చేసుకోవాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ భేటీపై బిల్‌గేట్స్ స్పందిస్తూ.. విజనరీ లీడర్ చంద్రబాబును చాలాకాలం తర్వాత కలవడం ఆనందంగా ఉందన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తమ నుంచి సానుకూల స్పందన ఉంటుందని హామీ ఇచ్చారు. చాలా రోజుల తర్వాత బిల్‌గేట్స్‌ను కలవడం తనకూ ఆనందంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా వినియోగ వస్తువులు విక్రయించే యూనీలీవర్ చీఫ్ సప్లయ్ చైన్ ఆఫీసర్ విల్లెం ఉజ్జెన్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఏపీలో హిందూస్థాన్ లీవర్ రూ.330 కోట్లతో పామాయిల్ ఇండస్ట్రీని ఏర్పాటు చేయాలని భావిస్తోంది. దీంతోపాటు బ్యూటీ పోర్టు ఫోలియోకు సంబంధించి టెక్నాలజీ సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, బ్యూటీ, హోంకేర్ ఉత్పత్తుల తయారీకి రాష్ట్రం అనుకూలంగా ఉంటుందని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావాల్సిందిగా ఉజ్జెన్‌ను ఆహ్వానించారు.

**సెన్మట్ సీఈవోతోనూ...**

ప్రపంచ ఆర్థిక సదస్సు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు, సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ మెటీరియల్స్(సెన్మట్) హెడ్ రాబర్టో బోకాను సీఎం చంద్రబాబుతో సమావేశమయ్యారు. గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజీ, సోలార్ ప్యానల్స్ ఉత్పత్తి రంగాల్లో ఏపీకి అంతర్జాతీయ పెట్టుబడులు తరలివచ్చేలా సెన్మట్ సహకారం అందించాలని కోరారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్–స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌కు డబ్ల్యూఈఎఫ్ మద్దతు ఇవ్వాలని కోరారు.

**సీఆర్డీయే పరిధిలో అంతర్జాతీయ విమానాశ్రయం పెట్టండి**

3 నుంచి 5 వేల ఎకరాలు సమకూరుస్తాం.. ఎయిరిండియా ఎండీ, సీఈవోతో లోకేశ్

'ఏపీ రాజధాని అమరావతి శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని సీఆర్డీయే పరిధిలో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పెట్టండి. దుబాయ్ విమానాశ్రయాన్ని తలదన్నేలా ఉండాలి. మీకు 3 వేల నుంచి 5 వేల ఎకరాలను సమకూరుస్తాం' అని రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేశ్ ఎయిరిండియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో క్యాంప్ బెల్ విల్సన్‌ను కోరారు. దావోసలో ఆయన విల్సన్‌తో భేటీ అయ్యారు. విశాఖ విమానాశ్రయంలో ప్రాంతీయ మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్‌హాల్ హబ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. సీఆర్డీయే పరిధిలో దుబాయ్ తరహా విమానాశ్రయాన్ని ఏర్పాటు చేస్తే ఏపీకి అంతర్జాతీయ పెట్టుబడులు వస్తాయన్నారు. పైలెట్లు, విమానయాన సాంకేతిక సిబ్బంది కోసం శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. విల్సన్ స్పందిస్తూ.. విశాఖలో ఎంఆర్‌వో హబ్ ఏర్పాటు ప్రతిపాదనను పరిశీలిస్తామని, సీఆర్డీయే పరిధిలో విమానాశ్రయం సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేస్తామన్నారు.

**విశాఖలో డిజైన్ కేంద్రం పెట్టండి**

ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు,సాంకేతికంగా తమ రాష్ట్రాన్ని బలోపేతం చేసేందుకు ముందుకు రావాలంటూ దావోస్ వేదికగా ప్రతిష్ఠాత్మక కంపెనీలను సీఎం చంద్రబాబు కోరారు. సర్వర్ల కోసం సొంత చిప్‌లను రూపొందిస్తున్న గూగుల్ క్లౌడ్ సంస్థ తన డిజైన్ కేంద్రాన్ని ఏపీలో ఏర్పాటుచేసే విషయం యోచించాలని ఆ సంస్థ సీఈవో థామస్ కురియన్‌కు సూచించారు. క్లౌడ్ ప్రొవైడర్‌లో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద సంస్థ ఇది. ఢిల్లీ, ముంబైల్లో 2కేంద్రాలను ఇప్పటికే నెలకొల్పింది. విశాఖలో డేటాసిటీ ఏర్పాటుకుబీ ఏఐ వినియోగాన్ని అభివృద్ధి చేయడానికి, రాష యువతకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను పెంచడానికి ప్రభుత్వంతో గూగుల్ ఇప్పటికే పలు ఒప్పందాలు చేసుకుంది. ఈ క్రమంలోనే సీఈవో కురియన్‌తో చంద్రబాబు చర్చలు జరిపారు. రాష్ట్రంలో నైపుణ్యం కలిగిన యువత అందుబాటులో ఉందని ఆయనకు చంద్రబాబు చెప్పారు. డిజైన్ కేంద్రానికి విశాఖ అత్యంత సానుకూలమైనదని చెప్పారు.

**పెట్రోనాసకు మూలపేట అనుకూలం**

మలేసియాకు చెందిన ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీ పెట్రోనాస్ సీఈవో , ప్రెసిడెంట్ మహహ్మద్ తౌఫిక్‌తో చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. పెట్రోనాస్ కంపెనీ నేచురల్ గ్యాస్, గ్రీన్ మాలిక్యూలస్ ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందింది. సముద్రతీర ప్రాంతం అత్యధికంగా కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోనాస్ అనుబంధ సంస్థను ఏర్పాటు చేయాలని తౌఫిక్‌ను చంద్రబాబు కోరారు.

# దావోస్‌లో కుదిరిన ఒప్పందం.. రూ. 45,500 కోట్ల పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)




ముఖ్యమంత్రి సమక్షంలో ఈ పెట్టుబడికి సంబంధించిన ఒప్పంద పత్రాలపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందంలో భాగంగా సన్ పెట్రో కెమికల్స్ రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ప్రాజెక్టులతో పాటు మూడుచోట్ల భారీ పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టులను నెలకొల్పుతుంది. నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలో ఏర్పాటయ్యే ఈ మూడు ప్రాజెక్టుల ఇంధన సామర్థ్యం 3400 మెగావాట్లు. ఈ ప్రాజెక్టుల నిర్మాణ దశలోనే సుమారు 7 వేల ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. హరిత ఇంధన ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని, సుస్థిరమైన ఇంధన వృద్ధి సాధించాలనే లక్ష్య సాధనలో ఈ ఒప్పందం ఓ మైలు రాయిగా నిలుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భవిష్యత్తు ఇంధన అవసరాలను దృష్టిలో పెట్టుకుని క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలో యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు లభిస్తాయని, నాగర్‌కర్నూల్, మంచిర్యాల, ములుగు జిల్లాలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు. సన్ పెట్రో కెమికల్స్ చేపట్టబోయే ప్రాజెక్టు దేశంలోనే అత్యంత ప్రభావశీలంగా ఉంటుందని దిలీప్ సాంఘ్వీ చెప్పారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో అందరి దృష్టినీ తెలంగాణ ఆకర్షిస్తుందన్నారు. పరిశ్రమల శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి ఇన్వెస్టిమెంట్స్ ప్రమోషన్ ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి చర్చల్లో పాల్గొన్నారు.

**'కంట్రోల్ ఎస్' ఏఐ డేటా సెంటర్ క్లస్టర్**

డబ్ల్యూఈఎఫ్ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడితో 400 మెగావాట్ల సామర్థ్యంతో అత్యాధునిక 'ఏఐ డేటా సెంటర్ క్లస్టర్' ఏర్పాటుకు 'కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్' ముందుకు వచ్చింది. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 3 వేల ఉద్యోగాలు లభిస్తాయని కంట్రోల్ ఎస్ సీఈఓ శ్రీధర్ పిన్నపురెడ్డి ప్రకటించారు. రాష్టంలో డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఈ డేటా సెంటర్ ఏర్పాటు మరో మైలు రాయిగా నిలుస్తుందని మంత్రి డి.శ్రీధర్‌బాబు అన్నారు.

**రూ.800 కోట్లతో ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్**

రాష్ట్రంలో అధునాతన మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్‌ను రూ.800 కోట్లతో ఏర్పాటు చేసేందుకు జేఎస్‌డబ్ల్యూ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు జేఎస్‌డబ్ల్యూ డిఫెన్స్ అనుబంధ సంస్థ 'జేఎస్‌డబ్ల్యూ యూఏవీ'తో రాష్ట ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా డ్రోన్ టెక్నాలజీకి తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారే అవకాశముంది.

# రాజకీయం లేదు.. రైతు సంక్షేమం కోసమే

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు, హామీల అమలులో వైఫల్యం వల్లే రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి నివాసంలో జరిగిన పార్టీ అధ్యయన కమిటీ తొలి సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. కమిటీ సభ్యులు సత్యవతి రాథోడ్, యాదవరెడ్డి, జోగు రామన్న, బాజిరెడ్డి గోవర్ధన్, అంజయ్య యాదవ్, రసమయి బాలకిషన్, పువ్వాడ అజయ్ కుమార్‌తో జరిగిన భేటీలో రైతు ఆత్మహత్యలు, రైతు భరోసా అమలు, సంపూర్ణ రైతు రుణమాఫీ, యాసంగి పంటకు సాగునీరు, ఇతర రైతాంగ సమస్యలపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'ఆదిలాబాద్ బ్యాంకులో రైతు ఆత్మహత్య ఘటనకు స్పందించి పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు అధ్యయన కమిటీ వేశాం. ఈ నెల 24 నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి కమిటీ పర్యటన ప్రారంభమవుతుంది. రుణమాఫీ, కరెంటు సరఫరా, సాగు తీరు, మద్దతు ధర, బోనస్, కొనుగోలు కేంద్రాలు, రైతు వేదికల పనితీరు వంటి అంశాలపై అధ్యయనం చేస్తుంది. రైతు ఆత్మహత్యలకు దారితీస్తున్న పరిస్థితులపై అధ్యయనం చేసి కేసీఆర్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వానికి కమిటీ నివేదిక ఇస్తుంది'అని కేటీఆర్ చెప్పారు.

**అక్రమ కేసులతో భయపెట్టాలని చూస్తున్నారు**

'ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నమ్మి రైతులు అధికారం ఇస్తే, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ దారుణంగా విఫలమైంది. రైతాంగం పట్ల కేసీఆర్‌కు ఉన్న ప్రేమ, ఆర్తి ప్రస్తుత పాలకుల్లో మచ్చుకైనా కనిపించడం లేదు. ఒకే అబద్ధాన్ని వంద సార్లు చెప్తే నిజమవుతుందనే అపోహతో కాంగ్రెస్ పనిచేస్తోంది. ప్రతిపక్ష నేతల మీద అక్రమ కేసులు పెడుతూ భయపెట్టాలని చూస్తున్నారు. హైకోర్టు తీర్పు మేరకు నల్లగొండలో రైతు ధర్నా నిర్వహిస్తాం'అని కేటీఆర్ పేర్కొన్నారు. 'ప్రభుత్వ గ్యారంటీల అమలుపై జనం గ్రామసభల్లో గల్లా పట్టి కాంగ్రెస్ నేతలను నిలదీస్తున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో విసిగిపోయిన ప్రజలు గ్రామసభల్లో టెంట్లను పీకేస్తున్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గమూ సంతోషంగా లేదని గ్రామసభలు నిరూపిస్తున్నాయి'అని కేటీఆర్ అన్నారు. అనంతరం తెలంగాణ భవన్‌లో ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం నేతల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో సత్తుపల్లిలో తిరిగి బీఆర్ఎస్ విజయం సాధించడంతోపాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గెలుపు జెండా ఎగురవేస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

# పంచాయతీ ప్రక్షాళన

(మొదటి పేజీ తరువాయి)



సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆ శాఖను సమూల సంస్కరణల దిశగా నడిపించేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రంగంలోకి దిగారు. స్థానిక సంస్థల పాలన ప్రజలకు చేరువ కావడంతోపాటు పారదర్శకతకు, జవాబుదారీతనానికి పెద్దపీట వేయనున్నారు. ఈ శాఖకు సంబంధించిన వ్యవస్థలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురానున్నారు. నిపుణులతో సంప్రదించిన ఉపముఖ్యమంత్రి 'ఎవరికి వారే' అన్నచందంగా ఉన్న పంచాయతీరాజ్ సంస్థలన్నింటినీ ఒకే చోటకు చేర్చే ప్రయత్నాలు ప్రారంభించారు. బుధవారం ఈ శాఖలో భాగస్వాములుగా ఉన్న డీఎల్‌డీవో, ఎంపీడీవో, డీపీవో, డిప్యూటీ సీఈవో, డీఎల్‌పీవో, ఈవో పీఆర్‌డీల ఉద్యోగ సంఘాలు, పంచాయతీరాజ్ అసోషియేషన్ జేఏసీ నేతలతో తాడేపల్లి కార్యాలయంలో కమిషనర్ కృష్ణతేజ, ఉపముఖ్యమంత్రి ఓఎస్‌డీ వెంకటకృష్ణ భేటీ అయ్యారు. ప్రభుత్వం ప్రతిపాదించిన సంస్కరణలను అధికారులు ఏకగ్రీవంగా ఆమోదించారు. సంస్కరణలను కమిషనర్ కృష్ణతేజ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్రంలోని అన్ని శాఖల కంటే పంచాయతీరాజ్ శాఖ చాలా పెద్దది. లక్షమందికి పైగా ఉద్యోగులున్న ఈ శాఖలో పాలన ఒక తాటి మీద లేకపోవడంతో గ్రామీణాభివృద్ధి సజావుగా సాగనిపరిస్థితి నెలకొంది. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు, ఉన్నతాధికారులు ఈ శాఖను సంస్కరించే ప్రయత్నం చేసినా ఫలించలేదు. జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థలన్నీ ఒకేచోట ఉండాలని పవన్ కల్యాణ్.. నిర్ణయించారు. ఈ క్రమంలోనే సంస్కరణలకు ప్రాధాన్యం ఇచ్చారు. జిల్లాస్థాయిలో సచివాలయాలను పర్యవేక్షిస్తున్న డీఎల్‌డీవోలకు కార్యాలయాలు లేవు. డీపీవోలకు కూడా భవనాలు లేవు. జడ్పీలు, ఇంజనీరింగ్ విభాగాలకు మాత్రమే కార్యాలయాలున్నాయి. దీంతో జిల్లా స్థాయిలో ఆయా విభాగాలను పర్యవేక్షించేందుకు కలెక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో జడ్పీ సీఈవో, డీఎల్‌డీవో, డీపీవో, పీఆర్ ఇంజనీరింగ్, ఎస్ఈ కార్యాలయాలన్నింటినీ ఒకే కాంపౌండ్‌లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 23-1-2025


# రామగుండం పోలీస్ కమీషనరేట్ మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతో అప్రమత్తంగా ఉండాలి

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తతే ఆయుధం.: పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్...

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు జనవరి 22 న్యూస్ :** మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ఒక ప్రకటనలో సూచించారు. ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకునేందుకు కొత్త పద్ధతులను ప్రయోగిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతోపాటు క్రిప్టో కరెన్సీ, ఆగ్రో గార్మెంట్స్, హెర్బల్ అండ్ హెల్త్, గృహ పరికరాలు వంటి వాటిపైన పెట్టుబడులు పెట్టి అధిక మొత్తంలో లాభాలు గడించవచ్చు అని నమ్మించి ప్రజల నుంచి డబ్బులను దోచేస్తున్నారన్నారు. ఈ స్కీమ్ ల ప్రధాన లక్ష్యం విలాసవంతమైన వస్తువులు అందజేస్తామని, సొంత ఇంటి కలను నెరవేరుస్తామని, విదేశీ యాత్రలకు పంపిస్తామని మోసపూరితమైన వాగ్దానాలతో ఈ స్కీమ్లను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లు మొదటగా కొంత డబ్బుతో ప్రాథమిక సభ్యత్వాన్ని కల్పిస్తారన్నారు. సభ్యత్వం పొందిన వారితో మరికొంతమందిని చేర్పిస్తే పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయని ప్రజలను ప్రలోభపెడుతూ కోట్లలో డబ్బులు కొల్లగొట్టడం ఈ స్కీమ్ ల ప్రధాన లక్ష్యమన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలని ప్రజల దృష్టిని ఆకర్షించే ప్రకటనలను నమ్మి మోసపోవద్దని, ఇలాంటి స్కీమ్ ల పట్ల నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఇలాంటి వాటిని నియంత్రించాలంటే వాట్సప్ యాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనుమానిత లింకులను, %ఖుజూని టఅశ్రీవం%, అప్లికేషన్స్ ను ఎవరు కూడా ఓపెన్ చేయడం కానీ, ఇన్స్టాల్ చేయడం కానీ చేయవద్దన్నారు. సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయినట్లుగా భావిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. సమీప పోలీస్టేషన్ లలో కానీ పిర్యాదు చేయాలన్నారు. లేదా



కమీషనరేట్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో పనిచేస్తున్న సైబర్ క్రైమ్ పోలీస్టేషన్లోనైనా బాధితులు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

# ఆందోళన.. ఆగ్రహం మధ్య...

## ప్రజా పాలన గ్రామ సభలు..!

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ ప్రతినిధిజనవరి 22: న్యూస్:** కమాన్ పూర్ మండలంలో ప్రజా పాలన గ్రామ సభ బుధవారం గుండారం, గొల్లపల్లి, రొంపికుంట గ్రామాల్లో అధికారులు నిర్వహించారు. ఈ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ముందుగా అధికారులు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన వారి పేర్ల జాబితాను చదివి వినిపించారు. ఇందులో భాగంగా గుండారం లో ముదాం భాగ్య అనే మహిళ తాను ఉపాధి హామీ పథకంలో గత ఏడాది 20 రోజులకు పైగా పని చేశాను.. మాకు గుంట వ్యవసాయ భూమి కూడ లేదు. కానీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అర్హులైన వారి పేర్ల జాబితాలో తన పేరు లేకపోవడం పై విస్మయం చెంది అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా తనకు అర్హులైన వారి పేర్ల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు దరఖాస్తూ చేసుకోవాలని సూచించారు. అలాగే గొల్లపల్లి గ్రామంలో మాత్రం ప్రజా పాలన గ్రామ సభలో ప్రజలు ఇది లబ్ధిదారుల జాబితా కాదని, దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను మాత్రమే చదివి వినిపించారని ఇందులో ఆ పథకాలు ఎవ్వరికి ఇస్తారో.. లేదో అని చర్చించుకున్నారు. అలాగే రొంపికుంట ప్రజా పాలన గ్రామ సభ లో వివిధ సంక్షేమ పథకాల అర్హులైన వారి పేర్ల జాబితా చదివిన సమయంలో అభ్యంతరాలను ప్రజలు వ్యక్తం చేశారు. దీంతో అక్కడ గందరగోళ పరిస్థితి నెలకొంది. ప్రధానంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అర్హులైన వారి పేర్ల జాబితా చదువుతున్నప్పుడు.. దళిత సామాజిక వర్గానికి సంబంధించిన వారి ఒక్కరి పేరు కూడ లేకపోవడంతో అధికారుల పై ఆ సామాజిక వర్గం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. ఆందోళన చేస్తూ.. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళన పెద్దగా మారకుండా సముదాయించారు. ఇది ఇలా ఉండగా దళిత సామాజిక వర్గానికి చెందిన గుడి వందల బాలయ్య అనే వ్యక్తి తనకు ఇంటి



నివాసం స్థలం ఉందని, గుంట వ్యవసాయం భూమి లేదని, పేదరికంలో మగ్గుతున్నానని అయినా నాకు ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన జాబితాలో తన పేరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా అద్దె ఇండ్లలో ఉంటూ ఇళ్ళు కట్టుకోవడానికి స్థలం ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇండ్ల అర్హులైన వారి జాబితాల్లో పేర్లు లేకపోవడం పై విస్మయం చెంది అధికారుల సర్వే తీరు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రొంపికుంట లో జరిగిన ప్రజా పాలన గ్రామ సభ ఆందోళన.. ఆగ్రహం.. ఆరోపణలు, ప్రశ్నల మధ్య ఉద్రిక్త వాతావరణంలో జరిగింది. ఈ గ్రామ సభల్లో మండల ప్రతేక అధికారి ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో లలిత, తహసీల్దార్ వాసంతి లతో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే...!

## గ్రామసభ దే నిర్ణయాధికారం..ప్రజామోదం తోనే లబ్ధిదారుల ఎంపిక!

## అర్హులైన ప్రతిఒక్కరికీ లబ్ధి!..ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి...!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ దేనని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో బుధవారం జరిగిన గ్రామ సభలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ రేషన్ కార్డులను అందించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా వికారాబాద్ జిల్లాలో లక్ష తొమ్మిది వేల మంది రైతులకు 850 కోట్ల రుణమాఫీ అందించామన్నారు.ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసే తీరుతామని స్పష్టం చేశారు. ప్రతి రైతుకు రైతు భరోసాగా ఎకరాకు ఏటా 12 వేల రూపాయలు అందజేస్తామని.. జనవరి 26 రిపబ్లిక్ డే నాడు రైతులందరి ఖాతాలో మొదటి విడతగా ఎకరాకు రూ.6 వేల రైతు భరోసా వేస్తామని, అలాగే అర్హులైన అందరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు.అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 54 వేల కోట్ల నిధులను వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అందజేసిందని, 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని వెల్లడించారు.అనంతరం పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..అర్హులైన పేద ప్రజలందరికీ సంక్షేమ ఫలా లు అందించేందుకే ప్రజాపాలన కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు.పరిగి నియోజకవర్గంలో 25వేల మంది రైతులకు 200 కోట్ల రుణమాఫీ జరిగిందన్నారు.రంగారెడ్డి రీజియన్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా 2 కోట్ల 70 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేశారు. 98 కోట్ల నిధులు ఆర్టీసీకి అందనున్నాయన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో రహస్యానికి తావే లేదని,ఏ పథకం అమలు చేయాలన్నా గ్రామ సభకే సర్వాధికారాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వాసు చంద్ర, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, వైస్ చైర్మన్ కల్లు ప్రసన్నలక్ష్మి, కమిషనర్ వెంకటయ్య, ఏ ఎం సీ చైర్మన్ భూమన్న గారి పరుశురాం రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ అయ్యూబ్, నాయకులు టౌన్ ప్రెసిడెంట్ ఎర్రగడ్డ పల్లి కృష్ణ టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఎండి అజాస్, కె.హనుమంతు ముదిరాజ్, లాల్ కృష్ణ ప్రసాద్, అక్బర్, కౌన్సిలర్లు వెంకటేష్, జరుపుల శ్రీనివాస్ పవర్, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి..!

## బీ. ఆర్. ఎస్ నాయకుల డిమాండ్



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.ప్రతినిధి మంతిని రఘుజనవరి 22:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరిట నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నది ఎందుకోసమో.. అర్థం కానీ పరిస్థితి నెలకుందని బీ. ఆర్. ఎస్ నాయకులు ఆరోపించారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజా పాలన గ్రామ సభలు లబ్ధిదారుల ఎంపిక కోసమే నిర్వహిస్తున్నాం అని చెబుతున్నప్పటికి ఈ గ్రామ సభల్లో అర్హులైన వారి పేర్లు అంటూ తెలియజేస్తూ చదువుతున్నారే తప్పా.. వీళ్ళే అర్హులు అంటూ ప్రకటించక పోవడం శోచనీయమన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో అర్హులైన వారు ఎందరో ఉన్నప్పటికి అందులో చాలా మంది పేర్లు అర్హులైన వారి జాబితాలో లేకపోవడం విడ్డోరంగా ఉందన్నారు. ఇంతకీ ఈ సంక్షేమ పథకాలకు సంబందించిన అర్హులైన వారి జాబితా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి, వారి సానుభూతి పరులకు అనుకూలంగా తయారు చేసినట్లు ఉందని ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారంటు జాబితాలో పేర్లు చదువుతున్నారే తప్పా.. పలానా గ్రామంలో ఇంత మందికి ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందని వెల్లడించకుండ గొప్యాంగా ఉంచడంలో అంతర్యామేమిటి అని ప్రశ్నించారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైతే ఒక్క కమాన్ పూర్ మండలంలోనే 3,145 మంది ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం దరఖాస్తులు చేసుకున్నారని వెళ్ళాడించారు. అసలు విషయం ఏమిటంటే నియోజకవర్గంలో 200 కు పైగా గ్రామ పంచాయతీలు ఉంటే గ్రామ పంచాయతీకి కనీసం 20 ఇందిరమ్మ ఇండ్లు కూడ మంజూరయ్యే అవకాశాలు లేవని స్పష్టం చేశారు. ఈ వాస్తవిక పరిస్థితిని దాచి ప్రజా పాలన గ్రామ సభల్లో అర్హుల జాబితా చదువుతూ.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయానే ఆశ కల్పిస్తూ గారడీ విద్యను ప్రదర్శిస్తూ.. ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా.. నిజమైన అర్హులైన వారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బీ. ఆర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, మాజీ జడ్. పీ. టీ. సీ మేకల సంపత్ యాదవ్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మహిళ విభాగం అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, నాయకులు గుర్రం లక్ష్మిమల్లు, పెండ్లి నారాయణ, మచ్చ గట్టయ్య, రాచకొండ రవి,పోలుదాసరి సాయి కుమార్, మాచిడి శంకర్, ఎలాబోయిన రామ్మూర్తి, తోట రాజ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం

## భార్యను చంపి ముక్కలుగా చేసి కుక్కర్లో ఉడకబెట్టిన కసాయి భర్త

## భార్యపై అనుమానంతో బార్యను కిరతకంగా అత్య చేసిన భర్త గురుమూర్తి

## కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న మీర్పేట్ పోలీసులు







**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులో వచ్చిన సంఘటన అతికిరాతకంగా భార్యను హత్య చేసిన భర్త గురుమూర్తి హత్య చేసి డెడ్ బాడీని కుక్కర్ లో ఉడక పెట్టిన కసాయి భర్త భార్య పై అనుమానంతో ముక్కలు,ముక్కలుగా నరికి జిల్లెల్లగూడ చందన చెరువు లో పడేసిన భర్త ఈ సంఘటన రాచకొండ కమిషనరేట్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది మీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మృతురాలి తల్లిదండ్రుల వివరాల్లోకి వెలితే భార్య పై అనుమానంతో హత్య చేసిన సంఘటన రాచకొండ కమిషనరేట్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ప్రకాశం జిల్లా జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి(ఎక్స్ - ఆర్మీ)వృత్తి రీత్యా డి ఆర్ డి ఓ(%ణ=ణూ%)లో ఔట్సోర్సింగ్ సెక్యూరిటీ వృత్తి నిర్వహిస్తూ జిల్లెల్లగూడ లోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలో భార్య వెంకట మాధవి(35) తో నివాసముంటున్నారు వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు,ఈనెల 13న మిస్సింగ్ అయినట్టు మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన మృతురాలి తల్లిదండ్రులు.ఫిర్యాదు చేస్తున్న సమయం లో తనకు ఏం తెలియదు అన్నట్టుగా అత్తమామలతో కలిసి మీర్పేట్ ఠాణా కు వచ్చిన మృతురాలి భర్త తన భార్యను చంపడానికి ముందు కుక్కను చంపి తర్వాత భార్యను హతమార్చినట్లు సమాచారం.వివరాలను గోప్యంగా ఉంచుతున్న పోలీసులు పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది.

## ఎడిటోరియల్

# పెద్ద ప్రాజెక్టులను గద్దల్లా తన్నుకుపోతున్న కార్పోరేట్లు

పెద్దపెద్ద ప్రాజెక్టులను ఎంతో ఉదాత్త ఆశయంతో, ప్రజల బలిదానాలతో, భూముల అప్పగింతతో ప్రారంభించినా..చివరకు అవి కొందరు పెట్టుబడిదారులు గద్దల్లా తన్నుకు పోతున్నారు. చిన్న పుల్లకూడా తీయని వ్యక్తులు వాటికి అధిపతులు అవుతున్నారు. తాజాగా మారిటైం పాలసీ పేరుతో సముద్రతీరం మొత్తం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే విధానాలను ఎపి పాలకులు రూపొందిస్తున్నారు. ఇప్పటికే పోర్టులు, తీర ప్రాంత రోడ్లు అదానీ చేతుల్లోకి వెళ్లిపోయాయి. ఎంతో పెట్టుబడి లక్ష్యంతో ఏర్పాటు చేసిన గంగవరం పోర్టు కూడా ఆదానీ తన్నేసుకు పోయారు. పెట్టుబడిదారులు సునయాసంగా ప్రభుత్వాలను బుట్టలో వేసుకుని పెట్టిన పరిశ్రమలను తన్నుకు పోతున్నారు. దీంతో వారికి స్థాపక ఖర్చు, కష్టం లేకుండా పోతోంది. ఇక మారిటైం పాలసీ అమలు చేస్తే రాష్ట్రానికి మిగిలేదేమీ లేకపోగా పోర్టులు తీసుకున్నవారి వస్తువులు రవాణా చేసేందుకు సదుపాయాలకు అవసరమైన రాయితీలు కల్పించేందుకు మాత్రమే ఆ పాలసీ ఉపయోగపడే విధంగా ఉంది. లాజిస్టిక్స్ పార్కులు కూడా వీటికి అనుబంధంగానే ఏర్పాటు చేస్తున్నారు. మొత్తంగా రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం చేసేదేమీ కనిపించకపోగా పాలసీల పేరుతో ప్రజల ముక్కుపిండి వసూలు చేయడం, ఉన్న వనరులను కార్పొరేట్లకు కట్టబెట్టడం అనేది సుష్పష్టంగా కనిపిస్తోంది. ÷ూష్ట్రంలో వందకోట్ల పైబడి విలువైన కంపెనీలు ప్రభుత్వ లెక్కల ప్రకారమే 2800కిపైగా ఉన్నాయి. ఒకవైపు కార్పొరేట్లకు రాయితీలు కల్పిస్తూ ప్రజలకు సహజ ఆదాయవనరుగా ఉన్న భూమిని మాత్రం ఎవరి చేతి నుండి వారే నేరుగా కార్పొరేట్ల చేతుల్లో పెట్టే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకొస్తున్నారు. 2013 భూసేకరణ చట్టానికి రాష్ట్రంలో 2018లో సవరణలు తీసుకొచ్చారు. అంతకుముందే 2009లో ల్యాండ్ రిఫార్మ్స్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చారు. ఇవి చాలదన్నట్లు ఇటీవల నెగోషియబుల్ పాలసీ తీసుకొచ్చారు. ఇంకొంచం ముందుకెళ్లి రీసెటిల్‌మెంట్ పాలసీని పరిచయం చేస్తున్నారు. ఈ మొత్తం పాలసీలన్నిటిలోనూ భూములను అడిగిన వారికి కోరుకున్నతంత కట్టబెట్టడమే ప్రధానంగా ఉంది. రిశ్రమలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్లాంట్లను కూడా ప్రైవేటు భూముల్లోనే ఏర్పాటు చేసేందుకు మరో పాలసీ తీసుకొచ్చారు. దీనికి గ్రీన్ ఎనర్జీ అని పేరు పెట్టారు. పెద్దఎత్తున విద్యుత్ ఉత్పత్తి పెరిగిందని, ఆదా చేస్తున్నామని చెబుతూనే బయట మార్కెట్ నుండి అదనపు ధరకు విద్యుత్ కొనుగోలు చేసి ఆ భారాన్ని ప్రజలపై ట్రూఅప్, ఎఫ్‌పిపిఎస్‌ఏ పేరుతో వేస్తున్నారు. గత 10 సంవత్సరాల కాలంలో విద్యుత్ ఎ÷–లాంట్లకు రాష్ట్ర వ్యాప్తంగా 1.20 లక్షల ఎకరాలు కట్టబెట్టారు. వాటిని తీసుకున్న వారు మాత్రం తాకట్టు పెట్టి కోట్ల రూపాయలు రుణాలు తీసుకుంటున్నారు. క నీటి అవసరాలు తీర్చే పేరుతో తొలిసారిగా జలవనరుల ప్రాజెక్టుల్లో ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించినట్లు వాటర్ పాలసీలో పేర్కొన్నారు. నీటి రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేయనున్నారు. ఇప్పుడు విద్యుత్‌లాగే ఇక నీటికి కూడా వినియోగ ఖర్చు ప్రాతిపదికగా డబ్బు వసూలు చేస్తారు. చంద్రబాబునాయుడు తొలిసారి సంస్కరణలు అమలు చేసిన సమయంలో విద్యుత్‌తోపాటు నీటిని కూడా వినియోగ వస్తువుగా మార్చాలనేది కీలకాంశంగా పేర్కొన్నారు. 2008లోనే అన్ని పట్టణ ప్రాంతాల్లో మీటర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని తీర్మానాలు చేయించారు. దాని ఫలితంగా పట్టణ ప్రాంతాల్లో నీటి మీటర్లు బిగించారు. వీటి నిర్వహణ పేరుతో రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసి నీటి వ్యాపారాన్ని స్థిరీకరించనున్నారు. అంటే ప్రైవేటు వ్యక్తులు కట్టే ప్రాజెక్టులు రైతుల కోసమా వ్యాపారం కోసమా అనేది ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఫుడ్ ప్రాసెసింగ్ పేరుతో నీటిని తక్కువగా వినియోగించే హార్టికల్చర్ సాగును ప్రోత్సహించాలని మరో పాలసీని తీసుకొచ్చారు. ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్ షరతులు అమలు చేసిన శ్రీలంక, బంగ్లాదేశ్ ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనేది అందులో కీలక షరతు. అలాగే ఆహార ఉత్పత్తులు తగ్గించి ప్రాసెసింగ్‌కు అవసరమైన పంటలు పండించడం షరతుల్లో కీలకమైంది. ఇప్పుడు ఈ షరతునే పాలసీ రూపంలో ముందుకు తీసుకొచ్చారు. దీనివల్ల ఆహార ఉత్పత్తులు తగ్గి ఆహార సంక్షోభం ఏర్పడటం, అది ఆర్థిక సంక్షోభాన్ని సృష్టించడం అ÷–జ్గ÷ంటైనాతోపాటు అనేక దేశాల్లో ఎదుర్కొన్న ప్రధాన సమస్య. 2017లో తీసుకొచ్చిన ఆధునిక యాంత్రీకరణ విధానం కూడా ప్రపంచబ్యాంకు షరతుల్లో భాగమే. చిన్న కమతాలను తగ్గించి కార్పొరేట్ వ్యవసాయం చేయడం కోసం ఈ షరతును బలవంతంగా రుద్దింది. అభివృద్ధి చెందిన దేశాల్లో అమలవుతున్న ఈ పద్ధతి మనలాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అదీ చిన్న కమతాలున్న చోట సాధ్యం కాదు. చిన్న కమతాలను తగ్గించడమంటే రైతులను, వాటిపై ఆధారపడి బతుకుతున్న వారికీ ఉపాధి లేకుండా చేసి బయటకు తరిమి వేయడమే !ఒకవైపు పెద్దపెద్ద కంపెనీలతో ఉపాధి వస్తుందని చెబుతూనే మరోవైపు ఎవరికివారే ఎంటర్‌ప్రెన్యూర్ అనడం అర్థం కాని విషయంగా మారింది. భవిష్యత్‌లో ఉద్యోగాలు ఎవరికివారే చూసుకోవాలనే విధంగా చెబుతున్నారు. ప్రతిపనికీ యూజర్‌ఛార్జీ వసూలు చేయడం, ప్రతిసేవకూ లెక్కగట్టి ఛార్జీలు వసూలు చేయడం. అందులో భాగంగానే

యూజర్ ఛార్జీలు, ఆస్తివిలువ ఆధారిత పన్నులు, వీధిలైట్ల నిర్వహణ ప్రైవేటీకరణ, శానిటేషన్ ఖర్చులు వసూలు చేయడం, తాగునీటికి ఛార్జీలు, డిఅండ్‌ఓ ట్రేడ్ లైసెన్సులు పెంచడం, కాలనీ అసోసియేషన్లు ఇవన్నీ కూడా సంస్కరణల్లో భాగమే వాటినే ఇప్పుడు కొత్తగా అమలుకు సిద్ధమయ్యారు. ప్రభుత్వం పూర్తిగా తన బాధ్యతల నుండి తప్పుకుని ప్రజలే పాలించుకుని, వారే పన్నులు విధించుకుని వారే నిర్వహించుకునే విధంగా షరతులు పెట్టింది. వాటిని ఇప్పుడు అన్ని పాలసీల్లో అమలు చేస్తున్నారు.



# దావోస్ పర్యటనలతో సాధించేదేమిటి?

దావోస్‌లో ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడులు వెళ్లారు. పెట్టుబడులే లక్ష్యంగా వీరు అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్‌తో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఆయనకు రెండో పర్యటనగా కలసివస్తుందేమో చూడాలి. చంద్రబాబుకు ప్రపంచంలో సొంత బ్రాండ్ ఇమేజ్ ఉంది. అమరావతి కొత్త రాజధానిగా అవతరించినందున ఆయనకు సానుకూలత కాగలదు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే.. సింగపూర్‌లా రాష్ట్రాలను అభివృద్ధి చేసేందుకు స్థానికంగా ఉన్న యువతకు ప్రోత్సాహం ఇవ్వాల్సి ఉంటుంది. స్థానిక వనరులు, స్థానిక యువతను ప్రోత్సహిస్తే ఆదాయవనరులు కూడా పెరగగలవు.

కానీ మేక్ ఇన్ ఇండియా అంటున్న ప్రధాని కూడా పెద్ద ఎత్తున ఈ రకమైన ప్రోత్సాహం ఇవ్వడం లేదు. దేశీయంగా యువతకు ఉపాధి కల్పించడానికి బ్యాంకులను ప్రోత్సహించాలి. విరివిగా రుణాలు ఇవ్వాలి. వ్యవసాయం, వ్యవసాయాధిరత పరిశ్రమలు, కోళ్లు, పశువులు, గొర్లు, మేకల పెంపకం వంటి వాటికి అవసరమైతే వడ్డీరహిత రుణాలను ఇవ్వగలగాలి. యువత విదేశాలవైపు చూడకుండా ఉండాలంటే ఇలాంటి స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాల్సి ఉంటుంది. విదేశీ కంపెనీలను, పెట్టుబడులను ఆహ్వానించి పెద్ద ఎత్తున ఏదో చేయాలన్న ఆలోచన కూడా సరికాదు. ప్రభుత్వ రంగాన్ని, ఉద్యోగులను కుదించడం, సంక్షేమాన్ని వదిలేసి యూజర్ ఛార్జీలు వసూలు చేయడం ఇలాంటి వాటిని కొత్తగా పాలసీలు, విజన్ పేరుతో అమలు చేసేందుకు ఎపిలో కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. రెగ్యులేటరీ కమిషన్లు, ప్రైవేటీకరణకు వీలుగా ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేయబోతు న్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వ పాలనలో అన్నిటిలోనూ ప్రపంచబ్యాంకు విధానాలు గోచరిస్తున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. స్వర్ణాంధ్ర విజన్ 2047, వివిధ రంగాలపై తీసుకొచ్చిన సుమారు 22 పాలసీల్లో గతంలో ప్రపంచబ్యాంకు ఏదైతే చెప్పిందో వాటిని మళ్లీ వేర్వేరు రూపాల్లో తిరిగి తెస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే అవి ఎలా వున్నా.. స్థానికంగా ఉన్న వనరులతో స్థానిక యువతను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. తక్కువ పెట్టుబడులతో పెద్ద మొత్తంలో ఉపాధికి అవకాశాలను అన్వేషించాలి. విదేశీ పెట్టుబడులు అనగానే ముఖ్యంగా విద్యుత్, నీటిని వ్యాపారం చేయడం, అడిగిన వారికి భూములు అప్పగించడం, పట్టణ ప్రాంతాల్లో పెద్దపెద్ద వ్యాపార సంస్థలకు అనువుగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని సవరించడం, వ్యవసాయంలో యాంత్రీకరణ పెంచడం, ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్యను తగ్గించడం, విదేశీ వ్యాపార సంస్థలకు ఎటువంటి అడ్డంకులూ లేకుండా చేయడం వంటి అంశాలు తునమీదకు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా వ్యవసాయ భూములను పారిశ్రామిక ప్రాంతాలుగా మార్చడం, ఆహార పంటల స్థానంలో వాణిజ్య పంటలు పెంచడం, ఆహార ఉత్పత్తులను తగ్గించడం ఇవన్నీ కూడా ఆందోళనకర అంశాలు మారుతున్నాయి. ప్రధానంగా వ్యయసాయ భూములను బలవంతంగా లాక్కుని కార్పోరేట్లకు కట్టబెడు తున్నారు. ఇలాంటి పరిస్థితి పోవాలి. కొత్తగా తీసుకొచ్చే పరిశ్రమలు, పారిశ్రామిక పాలసీల్లో లక్షల మందికి ఉపాధి కల్పన ఉంటుందని పేర్కొంటున్నారు. కానీ ఎక్కడా అలాంటిదేమీ కనిపించడం లేదు. విదేశీ పెట్టుబడులకు దాసోహమంటూ ఇక్కడి వనరులను దోచిపెడుతున్న పాలకులు దేశీయంగా యువత ముందుకు వస్తే మాత్రం..ఓ పైసా వడ్డీకూడా తగ్గించడం లేదు. ఉచిత విద్యుత్ ఇవ్వరు. భూమలు ఇవ్వరు. నీరు ఇవ్వరు. దీనిని బట్టి ప్రపంచీకరణ ప్రభావంతో దేశంలో విదేశీయుల పెత్తనం పెరగిపోవడం ఖాయం. అదే సమయంలో ఉత్పాదకతలో సాంకేతికతను పెంచాల్సి ఉంది. ఆధునీకరణ పేరిట ఇప్పటికే ఉన్న

ఉపాధి పోతుంటే కొత్త ఉపాధి వస్తుందని మభ్యపెట్టడం తప్ప మరొకటి కాదు. వ్యవసాయంలో యాంత్రీకరణ, పారిశ్రామిక ఆధునీకరణ అవసరమే. అయితే అది ఉన్న ఉపాధిని దెబ్బతీయకుండా చూసుకోవాలి. సంస్కరణల్లో భాగంగా ఉద్యోగాలను ప్రైవేటుపరం చేయడం ద్వారా ఖర్చును తగ్గించుకోవాలని కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు చూస్తున్నాయి. తమపై భారం లేకుండా చూడాలని చూస్తున్నారు. జీతాలు, పెన్షన్లు తగ్గించుకోవాలన్న క్రమంలో ప్రైవేట్ పెట్టుబడులకు పెద్దపీట వేస్తున్నారు. దావోస్ లాంటి సదస్సులు ఇందుకు వేదికగా మారుతున్నాయి. ప్రభుత్వం ప్రైవేటు ఇండిస్ట్రియల్ పార్కులు తెచ్చి రైతులు నేరుగా వారికి భూములు అప్పగించొచ్చనీ ప్రకటించడమే కాకుండా రాయితీలూ ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నది. గతంలో తీసుకొచ్చిన సరళీకరణ విధానాల్లో పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా భూములు కేటాయింపులు జరపాలనేది కీలకమైన షరతు. దీన్ని ఇప్పుడు పాలసీ రూపంలో ముందుకు తీసుకొచ్చారు. అయితే ఇదంతా చేసే బదులు ఎవరికి వారు స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకుంటే బ్యాంకు రుణాలు, నీటి సదుపాయాలు, విద్యుత్ సౌకర్యాలు ఇస్తే దేశీయంగానే చిన్నచిన్న పరిశ్రమలు స్థాపన సులువు కాగలదు. దానికి దావోస్ లాంటి సదస్సులకు వెళ్లడం, వెంపర్లాడడం, బతిమాడం వంటివన్నీ చేయకుండానే లక్ష్యం నెరవేర్చుకోగలం. కేవలం ఉన్న మానవ వనరులను,సహజ వనరులను ఉపయోగించుకుంటే మంచిది. అలాంటి ప్రయత్నాలు మొదలు కావాలి. ఎన్‌డిఏ భాగస్వామిగా ఉన్న చంద్రబాబు లాంటి వారు ఇలాంటి ప్రయత్నాలు చేయాలి. దేశీయంగా రుణాలను ఇచ్చేందుకు పారదర్శక విధానం అమలు కావాలి. తక్కువ వడ్డీలకు రుణాలు ఇచ్చేలా పాలసీలను రూపొందించాలి. అప్పుడే ఉపాధి పెరుగుతుంది. పరిశ్రమలు వస్తాయి. స్వయం ఉపాధి పెరుగుతుంది. ద్రవ్యోల్బణం తగ్గుతుంది. దావోస్ పర్యటనలతో డబ్బు వృధా చేసుకునే బదులు దేశీయ ఆలోచనలతో ముందుకు నడవడం అవసరం.

# విశాఖ ప్లాంట్‌కు ప్రైవేటీకరణ ముప్పు తొలగలేదు

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రైవేటీకరణ ముప్పు తొలగలేదని, 11,440 వేల కోట్ల రూపాయల సహాయం అందిస్తున్నట్టు ప్రకటించి కేంద్రం ప్రభుత్వ నయ వంచనకు పాల్పడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పెర్కోన్నారు. విశాఖ ఉక్కుకు సహాయం పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణకు ప్రాణం పోస్తోందని అగ్రహారం వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా జీతాలు లేక ఉద్యోగులు విలవిలలాడుతున్నా ఒక్క మాట కూడా మాట్లాడని కూటమి నేతలు ఇప్పుడు కేంద్రం నుంచి ప్యాకేజీని తామే సాధించామని సంబరాలు జరుపుకుంటున్నారని తెలిపారు. పెద్ద ప్యాకేజీని అందిస్తున్నట్టు చెబుతున్న కేంద్రం ఈ సొమ్ము వినియోగానికి సవాలక్ష నిబంధనలు పెట్టిందన్నారు. ఈ మేరకు సోమవారం అయిన ఓ ప్రకటన విడుదల చేసారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఊపిరి నిలబడాలంటే ప్యాకేజీలు సరిపోవని అన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని ప్రకటించాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత ఇనుప గనులు కేటాయించాలి సొంత బొగ్గు గనులు ఉండాలి రైల్వే వ్యాగిన్స్ కేటాయించాలి. మూసి వేసిన బ్లాస్ట్ ఫర్నేస్ ని ప్రారంభించాలి. సెప్టెంబర్ నుండి బకాయి పడిన ఉద్యోగుల వేతనాలు చెల్లించాలి. ప్రైవేటు కంపెనీల అప్పులు మాఫీ చేస్తున్నట్లు విశాఖ స్టీల్ అప్పులను మాఫీ చేయాలి. గంగవరం పోర్టులో అదానీ అడ్డంకులు తొలగించాలి. కూటమి ఎంపీల మద్దతుతో ఊపిరి పోసుకున్న మోడీ ప్రభుత్వ ఇకనైనా ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేయడం అపాలని వెంకన్న డిమాండ్ చేసారు,మేక పోతును బలి ఇచ్చే ముందు దాన్ని ముస్తాబు చేసినట్టే అందువల్ల ఇందులో ఒక్క పైసా కూడా ఉద్యోగుల ఈ ప్యాకేజీ సొమ్ము నుంచి జీతాలు చెల్లించడానికి వీలు లేదన్నారు. కేవలం 0.5 మిలియన్ టన్నుల కెపాసిటీ కలిగిన కర్ణాటకలోని విశ్వేశ్వరయ్య స్టీల్ ఎ÷–లాంట్ కు 15 వేల కోట్ల రూపాయల సహాయాన్ని అందించిన కేంద్ర ప్రభుత్వ దానికి ఎటువంటి షరతులూ విధించ లేదన్నారు. కానీ దానికి పదిహేను రెట్లు విశాఖ స్టీల్ ఎ÷–లాంట్ పెద్దదని తెలిపారు అంటే 7.3 మిలియన్ టన్నుల కెపాసిటీ వున్న విశాఖ ఉక్కుకు మాత్రం కేవలం 11,440 కోట్ల రూపాయల సహాయం అందిస్తూ సవాలక్ష నిబంధనలు విధించిందని తెలిపారు. పైగా ముడి సరుకులు కొనడానికి కూడా ప్యాకేజీ సొమ్ము వినియోగించరాదని, స్పష్ట మైన ఆదేశాలు ఉన్నాయన్నార్గు÷శింద్రం అందిస్తున్న ఈ ప్యాకేజీ వెనుక వున్న మతలబును మడత పెట్టి కూటమి నాయకులు ప్రజలను నిలువునా ముంచే యడానికి సిద్ధపడు తుందని అన్నారు. కేవలం విశాఖ ఉక్కును కొనుక్కునే ప్రైవేట్ పార్టీ సౌలభ్యం కోసమే కేంద్రం ఈ ప్యాకేజీ ని ప్రకటించిందన్న విషయం తెలుసుకున్న నాడు తెలుగు ప్రజలు గుండెలు బాదు కోవలసి వస్తుందని అన్నారు. కేంద్రం ప్రకటించిన సాయం కేవలం అంకెల గారడీ తప్ప విశాఖ ఉక్కు రివైవల్ కు ఏ మాత్రం ఉపయోగ పడే అవకాశం లేనే లేదన్నారు.గతంలో ఉక్కు మంత్రిత్వ శాఖ ఇచ్చిన రు.500 కోట్లు ఈక్విటీ, ఆర్థిక శాఖ ఇచ్చిన రు.1,140 కోట్ల రుణాన్ని కలుపుకొని ఇప్పుడు రు.11,440 కోట్ల ప్యాకేజీని కేంద్రం ప్రక టించిందన్నారు. అంటే ఇప్పుడు కేంద్రం ప్రకటించిన ప్యాకేజీ మొత్తంలో గతంలో ఇచ్చిన 1640 కోట్లను కలిపేసిందని తెలిపారు అంటే ఇప్పుడు ఇవ్వనున్నది రూ.9800 కోట్లు మాత్రమే. ఇది కూడా ఇప్పటికిప్పుడు కేంద్రం ఇవ్వదన్నారు మార్చి నెలాఖరు లోపల రు.6,800 కోట్లు మాత్రం విడుదల చేస్తారని, ఇందులో సుమారు రు.5 వేల కోట్లు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలకు గాను చెల్లించడానికే. ఉపయోగించ వలసి ఉంటుందని అన్నారు ఈ విధంగా కేంద్రం ఇప్పుడు,ఇవ్వనున్న రూ.9800 కోట్లలో 2025 డిసెంబరు నాటికి 7,350 కోట్లు రూపాయలు కేవలం బ్యాంకులకే కట్టల్సి ఉంటుందని తెలిపారు. ఇది కాకుండా పాత బాకీల చెల్లింపులు అంటూ రు.1400 కోట్లు టాటా మరో రు.500 కోట్లు వీఆర్ఎస్ కింద చెల్లించి 600 మంది ఉద్యోగుల్ని ఇంటికి -పంపించేయాలని చూస్తుందని తెలిపారు ఈఏడాది చివరకు ఎలాగూ 1200 మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయబోతున్నారని తెలిపారు. వారికి రు. 1500 కోట్లు వరకూ చెల్లించాలని అన్నారు. దీంతో దాదాపు 2 వేల మంది ఉద్యోగులు బైయటకు వెళ్లి పోతారని తెలిపారు. మరో 2000 మంది కాంట్రాక్టు కార్మికుల్ని ఈ ఏడాది చివరి కల్లా తొలగించాలని పక్రియ వెంటనే ప్రారంభించాలన్న ఆదేశాలు కూడా కేంద్రం ఇచ్చేసిందన్నారు. ఈమేరకు ఇర్చార్జి సీఎండీ సర్సేనా అప్పుడే 2 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు ఉద్వాసన పలకడానికి కసరత్తు ప్రారంభించేసారని అన్నారు. కేంద్రం ప్రకటించిన 11,440 కోట్ల ప్యాకేజీకి ఇవన్నీ షరతులు అన్న విషయాన్ని ప్రజా ప్రతినిధులు గుర్తు పెట్టుకోవాలి. కానీ ఇక్కడి ప్రజా ప్రతినిధులు ప్యాకేజీ సూపర్ అంటూ ప్రజల్ని మోసం చేస్తున్నారని తెలిపారు. ఇక కేంద్రం ప్రకటించిన రు.11,440 కోట్లలో నాలుగు నెలలగా జీతాలు లేకుండా. అలమటిస్తున్న ఉద్యోగులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వడానికి వీలు లేదని హుకుం జారీ అయ్యిందన్నారు అంతే కాదు ముడి సరుకులు కొనడానికి (వర్కింగ్ క్యాపిటల్) కూడా ఈ సొమ్మును వినియోగించడానికి వీలు లేదన్నారు. ప్యాకేజీ సొమ్ము మొత్తం స్టబెర్స్ పాత బకాయిలు తీర్చడానికి, బ్యాంకు బకాయలు కట్టడానికి, వీఆర్ఎస్ చెల్లింపులకు మాత్రమే ఖర్చు చేయాలని తెలిందన్నారు. అయితే మరి వర్కింగ్ కాపిటల్ లేకుండా వచ్చే ఆగష్టు నాటికి విశాఖ ఉక్కు ఎలా నడుస్తాయో కేంద్రంలోని పెద్దలకే తెలియాలి. ముడి సరుకుల కొనుగోలుకు అవసర మయ్యే పర్కింగ్ కాపిటల్క్ ఒక్క రూపాయి కూడా కేటాయించ లేదన్నారు.కావలసిన స్వంత ఘనుల విషయం ప్రస్తావించ లేదన్నారు ఇక విశాఖ ఉక్కు కోసం వేల ఎకరాల భూముల్ని ఇచ్చిన నిర్వాసితుల గురించి అసలు ప్రస్తావనే లేదన్నారు. వారికి ఇవ్వాల్సిన ఉద్యోగాల గురించి ఎటువంటి ప్రకటనా లేదన్నారు. పైగా ఇప్పటికే కాంట్రాక్టు ఉద్యోగాలు చేస్తున్న నిర్వాసితుల్ని తొలగించే పక్రియను మొదలెట్టేశారని ముఖ్యంగా విశాఖ ఉక్కులో నూరు శాతం పెట్టుబడుల ఉపసంహరణకు 2021లో కేంద్ర కాబినెట్ చేసిన తీర్మానాన్ని ఇప్పటికీ రద్దు చేయలేదన్నారు. అంటే విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయబోవటం లేదనే భరోసా లేనే లేదన్నారు. 2021 తీర్మానం రద్దు కానంత వరకూ విశాఖ ఉక్కు మెడపై ప్రైవేటీకరణ కత్తి ఉన్నట్టేనని తెలిపారు ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా, ఉన్న ఉద్యోగుల్ని భారీగా తొలగించి, స్వంత ఘనులు ఇవ్వకుండా, వర్కింగ్ కాపిటల్ లేకుండా, పెట్టుబడుల ఉపసంహరణ తీర్మానాన్ని రద్దు చేయకుండా విశాఖ ఉక్కు రివైవల్ ఎలా అవుతుందో? కూటమి పెద్దలు ప్రజలకు వివరించాలి కోరారు. ఇంత పెద్ద మొత్తంలో ప్యాకేజీ ఇచ్చినా విశాఖ ఉక్కు నష్టాల్లో వుంది గనుక దీన్ని ప్రైవేట్ పరం చేయడం తప్పడం లేదని చెప్పడానికి మాత్రమే ఈప్యాకేజీ పాచికను కేంద్రం విసిరిందని అన్నారు ఇది వంచనా కాదా? ఈ వాస్తలను తెలుసు కోకుండా కూటమి పెద్దలు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.



# కల్లు గీత కార్మికులు ఐక్యంగా ఉండాలి

## కల్లు గీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** కల్లు గీత కార్మిక సంఘం క్యాలెండర్ లను వెంకటాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంఘం సొసైటీ అధ్యక్షులు కోటగిరి సురేందర్ గౌడ్ అధ్యక్షతన తాటి వనంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎస్సై జక్కుల సతీష్, అదనపు పోగ్రాం అధికారి నారగోని సునీత గౌడ్ లు హాజరై క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై జక్కుల సతీష్, అదనపు పోగ్రాం అధికారి నారగోని సునీత గౌడ్ మాట్లాడుతూ.. కల్లు గీత కార్మికులు ఐక్యంగా ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు పులి రమేష్ గౌడ్, సంఘం మండల అధ్యక్షులు గునిగంటి శోభన్ గౌడ్ లు మాట్లాడుతూ.. కల్లు గీత కార్మికుల హక్కుల కోసం రాజకీయాలకు అతీతంగా కల్లు గీత కార్మిక సంఘం పోరాటం చేస్తుందని, కల్లు గీత కార్మిక సంఘం గత 67 సంవత్సరాల నుండి కల్లు గీత కార్మికుల హక్కుల కోసం కృషి చేస్తుందని, ప్రభుత్వం కల్లు గీత వృత్తి చేస్తున్నా ప్రతి గీత కార్మికునికి కాటమయ్య రక్షణ కవచం (సెప్టిమొకులు), టూ వీలర్ బైక్ ఇవ్వాలని యాభై సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి వృత్తి పింఛన్ రూ.4000 ఇవ్వాలని, సంవత్సరం కాలంగా తాటి చెట్ల పై నుండి పడిన బాధితుల తాడి కార్పొరేషన్ చెక్కులు మరియు ఎక్స్ గ్రేషియా చెక్కులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని తక్షణమే విడుదల చేయాలని అన్నారు. మెడికల్ బోర్డు విధానం సులభతరం చేయాలని, జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై కృష్ణమూర్తి, మునిగాల బాబు గౌడ్, మంద రాజు గౌడ్, పోశాల వీరమల్లు గౌడ్, దేశిని రాజు గౌడ్, దొమ్మటి రాజసమ్మయ్య గౌడ్, మునిగాల రవీందర్ గౌడ్, మంద వెంకన్న గౌడ్, తడుక బిక్షపతి గౌడ్, గుర్రం సురేష్ గౌడ్, బుర్ర సాంబయ్య గౌడ్, మునిగాల రవి గౌడ్, ముత్యాల విజేందర్ గౌడ్, తాళ్లపల్లి వేణు గౌడ్, నాయకపు ఓదెలు గౌడ్, మునిగాల శివ గౌడ్, దేశిని శ్రీనివాస్ గౌడ్, 35 మంది కల్లు గీత కార్మికులు పాల్గొన్నారు.

## గుండాల గ్రామసభ గురువారానికి వాయిదా




**గుండాల క్రైమ్ మిర్రర్ యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలో గురువారం నిర్వహించే గ్రామసభ వాయిదా పడింది 24 వ తారీకు శుక్రవారం ఉదయం గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రామసభ నిర్వహించనున్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకునేవారు ఉదయం 10 గంటలకు హాజరు కావాలి అని అన్నారు ఈ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సమావేశానికి హాజరవుతున్నారు. అని గ్రామపంచాయతీ సిబ్బంది తెలిపారు.

# సురక్షిత ప్రయాణం ముఖ్యం..!

## రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి.

## ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" .

## షాద్ నగర్ లో విద్యార్థుల భారీ ర్యాలీ.

షాద్ నగర్,(క్రైమ్ మిర్రర్):రోడ్డు భద్రతా నియమాలను పాటించటం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అన్నారు.విద్యాశాఖ, పోలీసు, ట్రాఫిక్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం వేలాదిమంది విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. షాద్ నగర్ పట్టణ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, సీఐ విజయ్ కుమార్, ఎంవిఐ వాసు, ఎంఈఓ మనోహర్ తదితరుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ నుండి ర్యాలీని ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించి పాదయాత్రగా వేలాదిమంది విద్యార్థులతో స్థానిక చౌరస్తాకు చేరుకున్నారు. విద్యార్థులతో చౌరస్తాలో ప్రదర్శన నిర్వహించి రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తి వాహనాల్లో ప్రయాణించేటప్పుడు కచ్చితంగా గుర్తుపెట్టుకోవాల్సిన అంశాలలో హెల్మెట్, సీటు బెల్ట్, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకుండా జాగ్రత్తలతో పాటు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఎమ్మెల్యే అన్నారు. ఆయా ప్రభుత్వ శాఖల అధికారులు సిఐలు విజయకుమార్, చంద్రశేఖర్, ఎంవిఐ వాసు, ఎంఈఓ మనోహర్ తదితరులు మాట్లాడుతూ రోడ్డు మీద వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా ప్రయాణికులను ఎక్కించుకునేటప్పుడు రోడ్డు మార్జిన్లో వాహనాలు నిలపాలన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించడం సురక్షితమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, యువసత యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య, బాలరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూర్ బస్వం, రఘునాయక్, మాజీ ఎంపిటిసి భార్గవ రెడ్డి, మైనార్టీ నేతలు జమ్రుద్ ఖాన్, వీర్లపల్లి మహబూబ్, ముబారక్ ఖాన్, శ్రీను నాయక్, సయ్యద్ ఖదీర్, ఆశన్న గౌడ్, లింగారెడ్డిగూడెం అశోక్, అన్వర్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు..



## ఇందిరమ్మ ఇల్లు కవాలంటే ఐదు వందలు కొట్టాల్సింది..!






**జగిత్యాల బ్యూరో ముస్తాఫా (క్రైమ్ మిర్రర్):** దరఖాస్తుదారుల నుండి డబ్బులు వసూలు చేసిన ఘటన జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న సుమారు 521 మంది నుండి 500 చొప్పున వసూళ్లు చేసినట్లు దరఖాస్తుదారులు తెలిపారు. ఈ మేరకు బుధవారం నిర్వహించిన గ్రామసభలో దరఖాస్తుదారులు ఆందోళనకు దిగారు. ఇందిరమ్మ ఇండ్లు ఆన్లైన్ చేసేందుకు సెక్రటరీ రాజిరెడ్డితో పాటు కారోబార్ శ్రవణ్ కుమార్ వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపించారు. ఈ విషయాన్ని మండల ప్రత్యేక అధికారి బోనగిరి నరేష్ దృష్టికి తీసుకువెళ్లగా బాధితులు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## క్రీడలతో మనోవికాసం పెరుగుతుంది



**క్రైమ్ మిర్రర్, వెంకటాపూర్(రామప్ప):** క్రీడలు శారీరక దారుఢ్యం తో పాటు మనోవికాసానికి దోహదపడతాయని కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి. సర్వర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెండ్యాల సలేంద్రం అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిపేట పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన కబడ్డీ క్రీడా పోటీల్లో క్రీడాకారుల పరిచయ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లక్ష్మీదేవిపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సీనియర్ ఉపాధ్యాయులు బండి సురేష్, సుధాకర్, శ్రీనివాస్, రామకృష్ణ, కృష్ణమూర్తి, పద్మ, స్వర్ణలత తో పాటు ఉపాధ్యాయ బృందం ఎంతగానో కృషి చేస్తుందని అన్నారు. అలాగే విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించడంతోపాటు పలు సామాజిక కార్యక్రమాల్లో వారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ దీప్తి ని అలాగే అందుకు సహకరిస్తున్న స్కూల్ ప్రొటెక్షన్ కమిటీని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కొండ్ల కృష్ణమూర్తి, రామకృష్ణ, ఉపాధ్యాయురాలు పద్మ స్వర్ణలత, సోనాలిక శ్రీ, సబార్డినేట్ కొత్తపెల్లి ఆనందం, స్కావెంజర్ ప్రమీల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

### మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కల్వకుర్తి మండలం జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు అన్నారు. బుధవారం జిల్లెల్ల గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు. లబ్ధిదారుల లిస్టులో పేర్లు లేనివారు ఉంటే పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులకే పథకాలు అందించేటట్లు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గత పాలకుల నిర్లక్ష్యం వలన సంక్షేమ పథకాలు అర్హులకు అందలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్ రాములు, గ్రామ కార్యదర్శి తిరుపతయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొమ్మగోని రవి గౌడ్, నాప మల్లయ్య, ఎముక లావణ్య రవి, గుమ్మకొండ నాగమ్మ మహేందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, గ్రామ సభ ఇంచార్జ్ అధికారులు రమేష్, ప్రసన్న లతో పాటు పలు శాఖల అధికారులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గ్రామీణ ప్రజలకు వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగం..

### మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్

**కేశంపేట (క్రైమ్ మిర్రర్):** ఆరుగాలం కష్టపడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చుకుంటూ వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న గ్రామీణుల ఆరోగ్యాలను సంరక్షించేందుకు సామాజికంగా నాయకులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్ ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు..మారుమూల ప్రాంతాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం వల్ల బీపీ షుగర్ వంటి రోగాలను ముందస్తుగా గుర్తించవచ్చునని అన్నారు.ఉచిత వైద్య శిబిరాన్ని తమ పార్టీ నాయకులు ఎంతో ఉదారంగా ఏర్పాటు చేయడం విశేషమని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, పీఏసీఎస్ ఛైర్మన్ జగదీశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నర్సింగరావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి, నాయకులు యారం శేఖర్ రెడ్డి, జమాల్ ఖాన్, మల్లేష్ యాదవ్,భూపాల్ రెడ్డి,వెంకటేష్, రాము,మురళీ,బీరప్ప,ఆంజనేయులు,జగన్మోహన్ రెడ్డి,అసిఫ్,దశరథ్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



**క్రైమ్ మిర్రర్, వలిగొండ:** వలిగొండ మండల కేంద్రానికి చెందిన అవనగంటి ఐలయ్య బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తూ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై చనిపోవడం జరిగింది. ఎంపీడీవో కార్యాలయంలోని ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు మోడల్ నిర్మించేందుకై చెట్టును కట్ చేసి తొలగిస్తుండగా గుండెపోటుకు గురి కావడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లగా వెంటనే 108 వాహనంలో తరలిస్తుండగా మృతి చెందడం జరిగిందని నిరుపేద కుటుంబానికి చెందిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని కుమారుడు శ్రీరామ్ కోరారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారు

## తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్






**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుండి అధికారం చేపట్టిన సంవత్సర కాలంలోనే హామీలను నెరవేరుస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీరంచెరువు, బండ్లగూడ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వార్డు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి లబ్ధి చేకూర్చలేదన్నారు. రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, కొత్త పెన్షన్‌లు, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఇంటికోక ఉద్యోగం, కేజీ టూ పీజీ ఉచిత విద్య, లక్ష రుణమాఫీ ఇవేమి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన ప్రతి ఒక్కరికి రూ.500లకే వంట గ్యాస్, డీఎస్సీ, గ్రూప్%-%1,2 ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని మంచి పథకాలు ప్రజల కోసం చేసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిక్షణం ప్రతి రోజు ప్రజల అభివద్ధికై పాటుపడుతున్నారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు మన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూ అప్పులు తీర్చేందుకు కష్టపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ లతాప్రేమ్‌గౌడ్, కమీషనర్ శరత్‌చంద్ర, డీఈవో, ఏ%-%బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్, కార్పొరేటర్ తలారి శేఖర్, ఖాజా, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రేమ్, అంకం శ్రీనివాస్ నేత తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగగా బాల రాముని వార్షికోత్సవం

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** అయోధ్యలో బాల రాముని విగ్రహాన్ని ప్రతిష్టించి సంవత్సరం కాలం పూర్తి అయినందున మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయం తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో వేడుకలను గ్రామస్తులు కన్నుల పండుగగా బుధవారం నిర్వహించుకున్నారు. గ్రామాలలోని హనుమాన్ దేవాలయాలను అలంకరించి వేద పండితుల మధ్య సీతారాంల విగ్రహాలకు సహస్ర పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.మొదటి సంవత్సరం వేడుకలకు మహిళలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బాల రాముని విగ్రహాన్ని దర్శించుకున్నారు. కేశంపేట మండల కేంద్రం లోని హనుమాన్ దేవాలయం ఆవరణలో పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు గ్రామానికి చెందిన రవీందర్,శోభారాణి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీత రామాంజనేయ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ మఠం చంద్ర శేఖర్ చందన ,మాజీ సర్పంచ్ యెన్నం శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి యాదయ్య చారి, శేఖర్, చంద్ర శేఖర్, యుగేందర్,మురళి, తలసాని ప్రభాకర్ రెడ్డి, కడియాల నర్సింహా, అనసూయమ్మ, గుంటి కుమార్, గుంటి ఆంజనేయులు, యాదయ్య, నర్సింహా, మల్లయ్య, లక్ష్మారెడ్డి, రాము, రామ్ రెడ్డి, వింకటయ్య,వెంకట్ రెడ్డి గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

## బండ్లగూ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గోకరి శ్రీలతసురేష్‌గౌడ్





**గండిపేట్(క్రైం మిర్రర్):** అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని బండ్లగూ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గోకరి శ్రీలతసురేష్‌గౌడ్ అన్నారు. 18వ డివిజన్‌లోని ఓంనగర్‌లో బుధవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాలను తెలుసుకోని వాటికి అనుగుణంగా అభివృద్ధి పనులను చేస్తున్నామన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఓంనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను వేస్తుండడంతో స్థానికులు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, కార్పొరేటర్ గోకరి శ్రీలతసురేష్‌గౌడ్, కమీషనర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు తాను ఎల్లవేళల అండగా ఉంటా

## వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూపనాగేష్



**గండిపేట్(క్రైం మిర్రర్):** పేద ప్రజలకు అండగా నిలిచేందుకు తనకు తోచిన సహాయ సహకారాలు అందిస్తున్నానని వట్టినాగులపల్లి మాజీ సర్పంచ్ స్వరూపనాగేష్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన చాకలి అర్జున్‌కు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాలు అయ్యాయన్నారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ స్వరూపనాగేష్ తనవంతు సహాయంగా 11 వేల రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అందరి బాధ్యతగా భావించాలన్నారు. గ్రామానికి చెందిన ప్రజలకు తాను ఎల్లవేళల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.




# ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

## రాజేంద్రనగర్ మండల ఎంఈవో శంకర్ రాథోడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని రాజేంద్రనగర్ మండల ఎంఈవో శంకర్ రాథోడ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో 2025లో భాగంగా రోడ్ సేఫ్టీ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. శివరాంపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. భారీ బ్యానర్లు, ప్లకార్డులు చేతపట్టుకోని వాహదారులకు అవగాహన కల్పించారు. హెల్మట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌వో డి.రాములు, ఎంవీఐ సీఐ, ఎస్సై, ట్రాఫిక్, సివిల్ ఎస్సైలు, జోనల్ సెక్రటరీ కె.గంగ్యనాయక్, పీడీలు హై స్కూల్ టీచర్స్, దాదాపు 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు ప్రజలు ముందుకు వచ్చి ధరఖాస్తులు చేసుకుంటున్నారు

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 7వ వార్డు కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ముందుకు వచ్చి ధరఖాస్తులు చేసుకుంటున్నారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 7వ వార్డు కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని శివాజీ యూత్ బిల్డింగ్‌లో నిర్వహించిన వార్డు సభలో ఆమె పాల్గొని ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ధరఖాస్తుదారుల జాబితాన్ని చదివి వినిపించారు. ఈ వార్డు సభలో 7వ వార్డు కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ జాబితాలో లేని వారి నుంచి నూతన రేషన్ కార్డు, రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చుటకు, ఇందిరమ్మ ఇండ్లు కోసం, నూతన పెన్షన్ కోసం ధరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాపయ్యయాదవ్, రాజుయాదవ్, నదీమ్, వార్డు అధికారి శంకరయ్య, బిల్ కలెక్టర్ ఇమ్రాన్, వార్డు ప్రజలు, లబ్ధిదారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 18వ డివిజన్‌లో ప్రజా పాలన వార్డు సభ్యులు

గండిపేట్(క్రైం మిర్రర్): బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్‌లో బుధవారం ప్రజా పాలన వార్డు సభలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు వచ్చి తమ ధరఖాస్తులు సమర్పిస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, బుర్ర సాగర్‌గౌడ్, 18వ డివిజన్ అధికార ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్, కార్పొరేటర్ గోకరి శ్రీలతసురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోకాపేట్‌లో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లకు ధరఖాస్తులు



**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ పర్యిధిలోని కోకాపేట్‌లో ప్రజా పాలన వార్డు సభలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా స్థానికులు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగపూర్ణ శ్రీనివాస్,కౌన్సిలర్లు జి.శివారెడ్డి, ఆదిత్య రెడ్డి,కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వార్డు సభలో ప్రజల ధరఖాస్తుల సమర్పణ

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ వార్డు సభల్లో ప్రజలు తమ ధరఖాస్తులను సమర్పించుకుంటున్నారు. శనివారం గ్రామ సభలో భాగంగా స్థానిక ప్రజలు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం, రేషన్ కార్డులో పేర్ల కోసం, ఫించన్ కోసం ధరఖాస్తులు చేసుకున్నారు. వీనికి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు.





# శ్రీరామ్‌నగర్‌కు చెందిన లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**గండిపేట్(క్రైం మిర్రర్):** సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్నామని మాల్యాద్రినాయుడు అన్నారు. శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన దాడి రవికుమార్ ఆరోగ్య సమస్య వలన ఆర్థిక ఇబ్బందులకు గురి అయ్యారన్నారు. వారికి చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కింద వారికి 60 వేల రూపాయల సహాయం రావటానికి కృషి చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి లబ్ధి చేకూరేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రామకృష్ణరెడ్డి, గంగాధర్, హరి తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభలో భగ్గుమన్న విభేదాలు..!

**కాంగ్రెస్, బీఆర్ఎస్ కౌన్సిలర్ వాగ్వివాదం...!**

**భివృద్ధి, కబ్జాలు, ప్రోట్రోకాల్ విషయంలో రగడ...!**

**కాంగ్రెసోళ్లు దొంగలు అంటూ కౌన్సిలర్ ఆగ్రహం...!**

**తాండూరు గ్రీన్‌సీటీలో గందరగోళంగా సభ...!**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** తాండూరులో కాంగ్రెస్,బీఆర్ఎస్ మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన వార్డుసభలో కాంగ్రెస్ నేతలు, బీఆర్ఎస్ కౌన్సిలర్ మధ్య వాగ్వివాదం ఉద్రిక్తతను తలపించింది.బీఆర్ఎస్ కౌన్సిలర్ 'కాంగ్రెసోళ్లు దొంగలు' అంటూ ఫైర్ అయ్యారు. ఈ సంఘటన వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ పరిధి 13వ వార్డులో జరిగింది. కొత్త సంక్షేమ పథకాల అమలుకు అర్హులను ఎంపిక చేసేందుకు ప్రభుత్వం వార్డు సభలకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.రెండో రోజు బుధవారం తాండూరు పట్టణంలోని 13వ వార్డులో వార్డు సభ ఏర్పాటు చేశారు.ఈ సభకు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, వార్డు కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి(బీఆర్ఎస్)లతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డి, చైర్ పర్సన్ స్వప్న పరిమళ్‌లు ప్రసంగించారు.బీఆర్ఎస్ హాయాంలో వార్డు అభివృద్ధి చెందలేదని, కాంగ్రెస్ వచ్చాకా వార్డుకు నిధులు కేటాయించడం జరిగిందని చెప్పుకొస్తూ చిలక వాగు కబ్జా,ఎమ్మెల్యే సహకారంతో కృషి చేయడం జరుగుతుందని మాట్లాడారు.ఇందుకు కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి అభ్యంతరం తెలిపి వాఖ్యలను ఖండించారు.అదేవిధంగా వార్డులో ప్రోటోకాల్ పాటించడం లేదని ఆరోపించడంతో వాగ్వివాదం చోటు చేసుకుంది.కాంగ్రెస్ నేతలు, కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి మధ్య వాదులాట జరిగింది.కౌన్సిలర్‌గా చిలుక వాగును అభివృద్ధి చేస్తే దొంగతనంగా బిల్లులు లేపుకున్నారని,కాంగ్రెస్ వాళ్లు దొంగలు అంటూ ఫైర్ అయ్యారు.అంతటితో ఆగకుండా తన వార్డులో కబ్జాలు జరగలేదని, ఎక్కడ ఎవ్వరు చేశారో చూపించాలని డిమాండ్ చేశారు. ఓ వార్డు కన్నా.. తన వార్డులోనే అభివృద్ధి జరిగిందన్నారు.కాంగ్రెస్ కౌన్సిలర్ వార్డులో రోడ్డు వేసుకోలేకపోయారని విమర్శించారు.దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.చైర్ పర్సన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి రూ. 50లక్షల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. మార్కెట్ కమిటి చైర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ చిలకవాగు అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టరుకు నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లించడం జరిగిందని కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి చేసిన ఆరోపణలకు సవాల్ జవాబుకు ఇచ్చారు. అక్కడే ఉన్న మున్సిపల్ కమీషనర్, కాంగ్రెస్ నేతలు, పోలీసులు ఇరువర్గాలకు నచ్చజెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

# ప్రజా ధనం, కాలం, సమయాన్ని వృథా చేయడమే కాంగ్రెస్ పని

**ఉత్తుత్తి హామీల అమలు చేయలేక కాలయాపన చేస్తుంది.**

**ఇచ్చిన హామీలు అమలు చేసే సత్తా కాంగ్రెస్‌కు లేదు.**

**బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు**



**గండిపేట్(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మున్సిపల్ అధికారులు ప్రజా పాలన నిర్వహించారు. అధికారులపై బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ృకాంగ్రెస్ ప్రభుత్వం ధరఖాస్తుల పేరుతో కాలం వెల్లదీస్తున్నదన్నారు. ఒకవైపు సర్వేల పేరుతో ప్రభుత్వం ధనం వృధా చేస్తుందన్నారు. మరో వైపు అప్లికేషన్ల పేరుతో ప్రజాధనం వృధా చేస్తున్నారన్నారు. ఉత్తుత్తి సర్వేలు చేసి ఎందుకు మోసం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రజాపాలనలో ధరఖాస్తులు తీసుకున్నాక ఇప్పుడు గ్రామ సభల్లో మళ్లి ఎందుకు తీసుకుంటున్నారన్నారు. తీసుకున్న ధరఖాస్తులు ఏమైయ్యాయన్నారు. కార్పొరేషన్ పరిధథిలో ప్రజల తరపున అధికార పార్టీ నాయకులను, అధికారులను నిలదీశారు. బూటక వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి వాగ్దానాలు అమలు చేయలేక, తప్పించుకోనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు గమనింస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలుసిద్ధమవుతున్నారన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న తనపై జీర్ణించుకోలేక కాంగ్రెస్ నాయకులు మైకు లాక్కోని ఎదురుదాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ప్రజల తరపున ఆరు గ్యారంటీలు అమలయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, నిరంతరం ప్రజల తరపున పోరాడుతూనే ఉంటామని ఆయన అన్నారు.

# గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు ఉషారాణి, లక్ష్మీ ప్రవళిక కిరణ్‌లు



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేసేందుకు కృషిచేస్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఉషారాణి, లక్ష్మీ ప్రవళిక కిరణ్‌లు అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ నార్సింగి గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం 9, 17 వ వార్డులకు గ్రామసభ నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల కొరకు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ప్రజా పాలన గ్రామసభలో 9వ వార్డుకు సంబంధించి రేషన్ కార్డులు 92, ఇందిరమ్మ ఇండ్లు 51, అడిషనల్ 17 మొత్తంలో 160 దరఖాస్తులు రావడం జరిగింది. 17వ వార్డుకు సంబంధించి 71 రేషన్ కార్డులు, 96 ఇందిరమ్మ ఇండ్లు, అడిషనల్ 23 దరఖాస్తులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లక్ష్మీ ప్రవళిక కిరణ్, ఉషారాణి, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేణు గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ కిరణ్, మహేందర్ వార్డ్ ఆఫీసర్లు మంజుల, శ్యామ్ గౌడ్, మున్సిపల్ స్టాఫ్ అనూష ,మధుసూదన్ రెడ్డి మహమూద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ ఆశ్రమ పాఠశాలలో బస చేసిన రాష్ట్ర మైనారిటీ గురుకులాల డైరెక్టర్



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలోని మైనారిటీ ఆశ్రమ పాఠశాలలో బుధవారం సాయంత్రం రాష్ట్ర మైనారిటీ గురుకులాల డైరెక్టర్ కే. లక్ష్మీ సందర్శన చేశారు. ఆమెకు స్థానిక సబ్ కలెక్టర్ ఏం. నారాయణ్ అమిత్, జిల్లా కోఆర్డినేటర్ పాండుగౌడ్, తహసీల్దార్ ఎన్. హరిబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ అరుణకుమారి స్వాగతం పలికారు.డైరెక్టర్ పాఠశాల పనితీరును సమీక్షిస్తూ, వంటగది, స్టోర్ రూం, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, వారి కృషి, శ్రద్ధ వల్ల మంచి ఫలితాలు సాధించగలరని ప్రోత్సహించారు.రాత్రి పాఠశాలలోనే బస చేసిన డైరెక్టర్, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారితో అనుసంధానమయ్యారు. ఈ సందర్భన విద్యార్థుల్లో విశ్వాసం పెంచడమే కాక, పాఠశాల పాలనలో సానుకూల మార్పులకు దోహదపడనుంది.

# పీడీఎస్ బియ్యం పట్టివేత

**మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్:** మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ చౌరస్తా వద్ద బుధవారం వాహనాల తనిఖీ సందర్భంగా అక్రమంగా రవాణా అవుతున్న 50 క్వింటాళ్ల ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ విషయాన్ని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. నాగార్జున వెల్లడించారు. వాహనాన్ని తనిఖీ చేసి, డ్రైవర్‌ను ప్రశ్నించగా, బియ్యం గాంధీనగర్‌కు చెందిన పోతుగంటి శ్రీనివాస్, సుందర్‌నగర్‌కు చెందిన మచ్చ రవికి చెందినదిగా తేలింది.సమాచారం అందుకున్న వెంటనే సీఐ నాగార్జున, ఎస్ఐ సైదీరెడ్డిలు చొరవ చూపి తక్షణ చర్యలు చేపట్టారు. వారి చొరవను డీఎస్పీ కే. రాజశేఖర్ రాజు ప్రశంసిస్తూ, ఇటువంటి అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.




# వరకట్నం హత్య కేసులో నిందితుడికి ఏడేళ్ల జైలు శిక్ష

**గండిపేట్(క్రైం మిర్రర్):** అధిక వరకట్నం డిమాండ్ చేసి ఆమె మరణానికి కారణమైన నిందితుడికి కోర్టు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. అలాగే మూడు వేల రూపాయల జరిమానా విధించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింత్‌మెట్ ఖయ్యూమ్‌నగర్ ప్రాంతానికి చెందిన మహ్మద్ అసద్(33)కు వివాహం జరిగింది. అప్పటి నుంచి తన భార్యను వేధించడం ప్రారంభించారు. అధిక వరకట్నం తేవాలని మానసికంగా, శారీరకంగా వేధించడంతో ఆమె 09%-06-%2018లో మరణించిందన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు పూర్తి ఆధారాలను న్యాయస్థానంలో సమర్పించడంతో ఎల్‌బీనగర్ కోర్టు న్యాయమూర్తి వై.జయప్రసాద్ నిందితుడికి ఏడు సంవత్సరాల కఠిన కారాగారా శిక్ష, మూడు వేల రూపాయల జరిమానా విధించారు. నేర విచారణలో భాగమైన పబ్లిక్‌ప్రాసిక్యూటర్ వి.రవికుమార్, పరిశోధన అధికారి పి.అశోక్, ఏసీపీ, కోర్టు డ్యూటీ ఆఫీసర్‌లను ఉన్నత అధికారులు అభినందించారు.

# నకిలీ దస్తావేజులు సృష్టించి స్థలం కాజేసేందుకు కుట్ర

**ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు**

**గండిపేట్(క్రైం మిర్రర్):** కోట్ల విలువ చేసే స్థలాన్ని కాజేందుకు ఇద్దరు నిందితులు నకిలీ దస్తావేజులు సృష్టించి మోసం చేసేందుకు యత్నించారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బేగంబజార్‌కు చెందిన జి.ఓంప్రకాష్‌కు రాజేంద్రనగర్ మండలంలోని బుద్వేల్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 265లో 235 గజాల ఓపెన్ ప్లాట్ ఉందన్నారు. గగన్‌పహాడ్ ప్రాంతానికి చెందిన ఏకేఆర్ పెట్రోల్ పంప్, ఏకేఆర్ బార్ యజమానులు అశోక్‌కుమార్, కిషోర్‌కుమార్‌లు 102 గజాల స్థలంలో ఫోర్జరీ చేసి సంతకాలు చేసి ఒక ఫేక్ దస్తాదవేజులు సృష్టించారన్నారు. అనంతరం రాజేంద్రనగర్‌లోని 2వ జూనియర్ సివిల్ కోర్టులో తప్పుడు కేసు వేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఫోర్జరీ చేసి స్థలాన్ని కాజేయాలని చూస్తున్నారని గుర్తించి బుధవారం కోర్టులో హాజరుపరిచామన్నారు. న్యాయమూర్తి నిందితులకు 14 రోజుల రిమాండ్ వేశారని తెలిపారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**స్వప్రయోజనాల కోసం పార్టీల మార్పు..**

**మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్**



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు.ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ..రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అభివృద్ధిని స్థానిక నాయకులు గాలికి వదిలేశారని మండిపడ్డారు. అభివృద్ధి పేరుతో కొంతమంది పార్టీలు మారారని, కానీ అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. వీటన్నింటిని గమనిస్తున్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పి.కార్తీక్‌రెడ్డి కేసిఆర్,కేటీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పని చేస్తున్నారని వివరించారు. అయితే కొంతమంది నాయకులు పార్టీలు మారడమే తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల గురించి నిలదీస్తామని హెచ్చరించారు. ప్రజాక్షేత్రంలోనే కాంగ్రెస్ పార్టీని నిలదీస్తామని తెలిపారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు,
నియోజకవర్గం, మండలాలవారీగా
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# హాలో మాదిగ - చలో హైదరాబాద్

## లక్ష డప్పులు వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**జగిత్యాల బ్యూరో ముస్తాఫా (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని మేడిపల్లి మండల కేంద్రంలో మాదిగ కుల సంఘాల ముఖ్య నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో మేడిపల్లి తెలంగాణ అంబేద్కర్ మండలం అధ్యక్షులు బంగారు దీపక్ తెలపడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరియు అంటరానితనంతో బాధపడుతున్న కులాలను షెడ్యూల్ క్యాస్ట్ గా రాజ్యాంగంలో పొందుపరిచి షెడ్యూల్ క్యాస్ట్ లో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందాలని విద్యా, ఉపాధి మరియు రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. అలాంటి రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ క్యాస్ట్ లోని ఒక కులానికి పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ క్యాస్ట్ లోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ గారు నిరంతర పోరాటం చేయడం జరిగింది. నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణను అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ గారు ఫిబ్రవరి 7న




లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది ఈ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు డప్పు ప్రేమ్ సాగర్ ప్రధాన కార్యదర్శి మకిలి సురేష్. ఎర్ర జగన్ . ప్రణయ్. నరేష్. అనిల్. నాగేందర్. సుధీర్. సాయి. నితిన్. అజయ్. ప్రదీప్. నిఖిల్. రాకేష్ నితిన్. శశి. చైతన్య. బడుగు ప్రశాంత్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## సిఎం సహాయనిది పేదలకు వరం...

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నందిగామ,(క్రైమ్ మిర్రర్):** సీఎం సహాయనిధి పేద ప్రజలకు వరం లాంటిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుద్దవారం మండల కేంద్రంతో పాటు రంగాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురికి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండల పార్టీ ప్రైసిడెంట్ జంగా నర్సింహా, మాజీ ఎంపీటీసీ కొమ్ము క్రిష్ణ,కుమారస్వామి గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింహా,నాయకులు రవీందర్ గౌడ్, ఆకుల చించట్టి క్రిష్ణ,ఆకుల జ్ఞానేశ్వర్,ఎర్ర గారి రమేష్,ఎరకులి నరేష్, తదితరులు పాల్గొన్నారు..

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులు అరెస్ట్...

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరిని శంషాబాద్ డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారివద్ద నుంచి 1.87 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు డీటీఎఫ్ శంషాబాద్ బృందం రెండు వేర్వేరు చోట్ల తనిఖీలు నిర్వహించారు. చిన్న అంజయ్య నగర్, గచ్చిబౌలి, నార్సింగిలో తనిఖీలు చేస్తుండగా చిత్తరంజన్ అలియాస్ మున్నా ఒడిశాకు చెందిన వ్యక్తిని అరెస్టు చేశారు. అతని హీరో ప్యాషన్ ప్రో బైక్ లో (1.17) కిలోల పొడి గంజాయి బైక్ స్వాధీనం చేసుకున్నారు. బిజయ్ బెహరా బాలాజీ నగర్, మంచిరేవుల, నార్సింగి లో ఉంటూ అతని ద్విచక్ర వాహనం టివిఎస్ స్పోర్ట్ బైక్ లో (700) గ్రాములు లూజు డ్రై గంజా, బైక్ స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులు ఒడిశా నుంచి గంజాయి తెచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఇద్దరు నిందితులను శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.








## అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీలోని ఐదు, ఏడో వార్డులలో రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డుల అర్హత కలిగిన జాబితా ఆమోదించిన కొరకు నిర్వహించిన వార్డు సభల కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా అర్హులైన వారికి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి అందిస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ త్రిపాఠి, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పోకల దేవదాసు, మాజీ మార్కెట్ చైర్మన్ కాట0 వెంకటేశ్వర్లు, ఎద్దులపూరి కృష్ణ, జడల చిన్న మల్లయ్య, ఎస్కే ఇబ్రహీం, బెల్లీ సత్తయ్య, ఎరుపుల పరమేష్, కుక్కల మోహన్, పల్లపు బుద్ధుడు, కోసనం అశోక్, సల్ల రాజు, కళ్లెం నరసింహ, శ్రావణ్ రెడ్డి, మెట్టు మనోహర్, తదితరులు పాల్గొన్నారు





## అపోహాలొద్దు...

### అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి

### కౌన్సిలర్ షేక్ ఏజాస్

**క్రైమ్ మిర్రర్,కల్వకుర్తి:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ షేక్ ఏజాస్ పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో కౌన్సిలర్ షేక్ ఏజాస్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో 69 రేషన్ కార్డుల దరఖాస్తులు 42 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు వచ్చినట్లు కౌన్సిలర్ షేక్ ఏజాస్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి అందజేస్తామని అన్నారు. గత ప్రభుత్వం ప్రజలకు రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు సంక్షేమ పథకాలు అందజేయడంలో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ షేక్ మహముద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్, వార్డు ఆఫీసర్లు వరలక్ష్మి, శోభ, వివేక్, నాయకులు ఆరిఫ్, కాలనీవాసులు సుధాకర్, ఫయాజ్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.




**నందిగామ,(క్రైమ్ మిర్రర్):** ప్రజలు ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. బుధవారం షాద్ నగర్ నుండి దూసకల్ జేపీ దర్గా,ఇమ్ముల్ నర్వ, మేక గూడ , సంఘీ గూడ, పిట్టలగూడ గ్రామాలకు ఎమ్మెల్యే శంకర్,షాద్ నగర్ డిపో మేనేజర్ ఉష తో కలిసి ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో మేకగూడ గ్రామంలో ప్రజలకు బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చామని, ఇచ్చిన మాట ప్రకారం బస్సు సౌకర్యాన్ని కల్పించామన్నారు.ప్రజా రవాణా సౌకర్యం లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఈ మార్గంలో బస్సు సర్వీస్ స్థానిక నివాసితులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని విద్యార్థులు,కార్మికులు,రోజువారీ ప్రయాణానికి ప్రజా రవాణాపై ఆధారపడే వృద్ధులకు సురక్షితమైన మరియు నమ్మదగిన రవాణాను నిర్ధారిస్తుందన్నారు. మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బస్సు సౌకర్యం పట్ల ఆయా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు, మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్ ,మేకగూడ మాజీ సర్పంచ్ పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు,సుక్యానాయక్, డాక్టర్ నర్సింహా,గంగిశెట్టి శ్రీశైలం,గంగిశెట్టి ప్రవీణ్,శివగాళ్ల సుమన్, ఖదీర్, యాదగిరి, మల్లేష్, ఉన్నారు.

## సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహలు పడొద్దు..

### సంక్షేమం నిరంతర ప్రక్రియ..

### షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

**షాద్ నగర్ (క్రైమ్ మిర్రర్):** నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను ప్రభుత్వం అందించి,అర్హులను గుర్తించేందుకు గ్రామాలతోపాటు పట్టణాలలో సభలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని సంక్షేమ అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ముదిరాజ్ సంఘము భవనం వద్ద జరిగిన వార్డ్ సభలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శ%శీ%కర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ నరేందర్ మున్సిపల్ కమిషనర్ వెంకన్న,స్థానిక కౌన్సిలర్ కానుగు అనంతయ్య తదితరులు హాజరయ్యారు.ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,కొత్త రేషన్ కార్డ్ ల పంపిణి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ది దారులను గుర్తించేందుకు ఈ వార్డ్ సభలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తులు గతంలో మీ సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కుల గణన ప్రభుత్వం దగ్గర ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని అన్నారు. ఇంతే కాకుండా ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని కూడా స్వీకరించి పరిశీలించడం జరుగుతుంది. అట్టి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి లబ్ది చేకూరుస్తాం. సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఎటువంటి అపోహలు పడొద్దని అన్నారు.అర్హులైన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.అధికారులు సమన్వయంతో అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకన్న మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,కౌన్సిలర్ కానుగు అంతయ్య, బచ్చలి నర్సి%శీ% మా, సర్వర్ పాషా, నేతలు చెంది తిరుపతి రెడ్డి, అగ్గనూర్ బస్వ%శీ%, అందే మోహన్ ముదిరాజ్, జ్యుమద్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్,యాదయ్య, సాయి వంశీ తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
9 గురువారం 23-1-2025

# రామగుండము పోలీస్ కమీషనరేట్ మొబైల్ ఫోన్ పోయిన,చోరికి గురైనా అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలి

**పరిధిలో పోగొట్టుకున్న, చోరికి గురైన 200 మొబైల్ ఫోన్లను (సుమారు 25,68.997లక్షల విలువగల) బాధితులకు అందజేత**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంథనిరఘు జనవరి 22 న్యూస్ :** రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెల్ ఫోన్ యజమానులు పోగొట్టుకున్న/ దొంగాలించబడిన సెల్ ఫోన్ ల స్వాధీనంకు సంబందించి సిపి గారి ఆదేశాల మేరకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీ కమలాకర్ గారి నేతృత్వంలో రామగుండము కమీషనరేట్ సీసీఎస్, ఐటీ సెల్ బృందాలు స్వాదినం చేసుకొన్నా సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న / దొంగలించబడిన సెల్ ఫోన్ల ఆచూకీ కనుగొని పోలీస్ స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్ల ను రామగుండము పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) గారి చేతులమీదుగా సెల్ ఫోన్ యజమానులకు అందజేశారు.



ఈ సందర్భంగా సిపి %జజు×=% గురించి వివరిస్తూ.... దొంగతనం కాబడిన కానీ లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ ల ఆచూకీ కోసం సిసిఎస్ తో పాటు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు 5280 సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఇందులో ఇప్పటి వరకు 1538 సెల్ ఫోన్ల ను స్వాధీనం చేసుకొని సెల్ ఫోన్ యజమానులకు అందజేయడం జరిగిందని, గత కొంతకాలంగా సిసిఎస్ ,ఐటి సెల్ పోలీసులు శ్రమించి మరో సుమారు 200 ల సెల్ ఫోన్ల ను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సెల్ ఫోన్ దొంగతనాల నుండి విముక్తి కల్పించడానికై డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్ సి.ఇ.ఈ.ఆర్ పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, రామగుండము పోలీస్ కమీషనరేట్ లో తేది 19-04-2023 నుండి ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు రాబట్టడం జరుగుతుందన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ (https://www.ceir.gov.in) నందు బ్లాక్ చేసి, సంబందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలకం అయ్యిందని ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్నా, నగదు చెల్లింపులు చేయాలన్నా, ఏదైనా దరఖాస్తు చేసుకోవాలన్నా, మొబైల్ ఫోన్ పైనే ఆదారపడుతున్నామని అన్నారు. ఫోన్ పోయిన లేదా దొంగిలించబడిన ఫోన్ లను వెతికి పెట్టడానికి కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందని అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ CEIR (CENTRAL EQUIPMENT IDENTITY REGISTER% ) అనే అప్లికేషన్ ద్వారా చరవాణి ఎక్కడైనా పోగొట్టుకున్న లేదా చోరికి గురైనా అట్టి చరవాణి లను వెతికి పట్టుకోవడానికి ఎంతో చేయూతనిస్తుందని అన్నారు. ఈ అప్లికేషన్ ముఖ్యంగా మొబైల్ ఫోన్ పోయినప్పుడు అట్టి మొబైల్ ఫోన్ పట్టుకోవాడానికి చాలా ఉపయోగపడుతుందని అన్నారు. CEIR పోర్టల్ అనేది ప్రజలకు వారి మొబైల్ ఫోన్లు పోయిన లేదా దొంగిలించబడిన సందర్భాల్లో వెంటనే పోలీసులకు తెలియజేసి, వాటిని తిరిగి పొందేందుకు సహాయపడుతుంది. పోర్టల్లో ఎంటర్ చేసిన ఫోన్ వివరాలు ఇతర రాష్ట్రాల్లో, ఇతర నెట్వర్క్లలో ఉపయోగించగలగకుండా బ్లాక్ చేస్తుంది, దీంతో ఆ ఫోన్ వాడటం కష్టమవుతుంది. ఈ విధానం వల్ల చోరీలు తగ్గే అవకాశం ఉంది మరియు ఫోన్లు తిరిగి పొందడం సులభమవుతోంది అన్నారు. ఫోన్ యజమానులు తమ ఫోన్లు తిరిగి పొందినందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రెస్ మీట్లో పాల్గొన్న వారు, పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, తమ జీవితాలలో ఈ సాయాన్ని చాలా విలువైనదిగా అభివర్ణించారు. మొబైల్ ఫోన్ రికవరీ లో పాల్గొన్న సిసిఎస్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసిఎస్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ఎస్ఐ లు ఏ మధుసూదన్ రావు కే నరేష్, బి జీవన్, ఎం చంద్రశేఖర్, ఎం శివకేశవులు, ఎన్ శ్రీధర్, బి భూమన్న, ఎన్. శామ్యూల్ పాల్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ దేవేందర్, ప్రేమ్ సింగ్, సత్తయ్య, హేమ సుందర్,, దేవేందర్, కానిస్టేబుల్స్ రాజమౌళి, విష్ణు, జి సతీష్, జయచంద్ర, బి శ్రీనివాస్, భరత్, ఐటీ సెల్ కోఆర్డినేటర్ కో- ఆర్డినేటర్ హెడ్ కానిస్టేబుల్ రాము, బి.రమేష్, వి. రాజేందర్ లను సీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు సిసిఎస్ ఇన్స్పెక్టర్ కమలాకర్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహిత అదృశ్యం కేసు నమోదు

**కేసును చేదించి త్వరలోనే వివరాలు వెల్లడిస్తాం ఇన్స్పెక్టర్ నాగరాజు**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత అదృశ్యం అయిందంటూ ఆమె తల్లిదండ్రులు మీర్పేట్ పిఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ కు చెందిన ప్రకాశం జిల్లా దండుపల్లి గ్రామానికి చెందిన ఉప్పాల సుబ్బమ్మ భర్త వెంకటరమణ దంపతులకు ముగ్గురు కుమార్తెలు పెద్ద కుమార్తె వెంకట మాధవిని (వయస్సు 35) 13 సంవత్సరాల క్రితం ఆర్మీలో పనిచేసే గురుమూర్తి అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేయడం జరిగిందని వీరికి ఇద్దరు సంతానం అని అతను ఆర్మీలో పని చేసి రిటైర్ అయిన తర్వాత హైదరాబాద్ కాంచనబాగులోని డిఆర్డిఎల్ లో సెక్యూరిటీగా పనిచేస్తు జిల్లెలగూడ లోని వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉంటున్నాడని ఈనెల 16న భార్యాభర్తలకు జరిగిన గొడవల్లో భాగంగా తన కూతురు వెంకట మాధవి ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోవడం జరిగిందని ఉప్పల సుబ్బమ్మ ఈనెల 18న ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నామని త్వరలోనే కేసును చేదించి పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

# పలువురికి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**పాల్గొన్న కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు**





**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం నేరడ గ్రామంలో ఇటీవల చనిపోయిన సిపిఎం నాయకులు ,సానుభూతి కుటుంబాల సభ్యులను ఆ పార్టీ కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పరామర్శించారు. ఆయన చిట్యాల మండలం నేరడ గ్రామంలో బుధవారం నాడు కా,మందుగుల యాదయ్య,పెందోట అమ్మాయమ్మ ల ఇంటికి వెళ్ళి ఆయా కుటుంబాల సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు కందగట్ల గణేష్, కల్లూరి క్షత్రయ్య ,పోలోజు ఈశ్వరాచారి,చెన్నోజు పాండు తదితరులు పాల్గొన్నారు.

# అర్హుల జాబితాలపై అభ్యంతరాలు

**గ్రామసభలో రెండో రోజూ పలుచోట్ల గొడవలు**

**మంత్రి ఉత్తమ్ ప్రసంగాన్నిఅడ్డుకున్న గ్రామస్తులు**

**సుడా మాజీ చైర్మన్కు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటంపై ప్రజల ఆగ్రహం**

**60% సభలు విజయవంతం: ప్రభుత్వం**

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికకు చేపట్టిన గ్రామసభల్లో బుధ వారం రెండోరోజు కూడా పలు చోట్ల గందరగోళం తలెత్తింది. మంత్రులు ఉత్తమ్, పొన్నం ప్రభాకర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పలు సభల్లో పాల్గొన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మహబూబ్నగర్ జిల్లాలో జరిగిన సభకు హాజరయ్యారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలో పలు గ్రామసభల్లో పాల్గొన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం నారాయణపూర్లో జరిగిన గ్రామసభలో మంత్రి ఉత్తమ్కుమా ర్ రెడ్డి ప్రసంగాన్ని మహిళలు అడ్డుకున్నారు. నారాయణపూర్, మంగపేట, చెర్లపల్లిని నారాయణపూర్ ప్రాజెక్టులో ముంపు గ్రామాలుగా ప్రకటించి, నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. మహిళలు పట్టు వీడకపోవటంతో 3 గ్రామాలను ముంపు గ్రామాలుగా ప్రకటిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కొత్తపల్లి మండలం కమాన్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అభ్యంతరం తెలుపటంతో గందరగోళం ఏర్పడింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 41 డివిజన్లో జరిగిన వార్డు సభలో ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మాజీ కార్పొరేటర్ విశాలిని రెడ్డి పేరు ఉండటంపై బీజేపీ నేతలు అభ్యంతరం తెలిపారు. విశాలిని రెడ్డి మాజీ కార్పొరేటర్ కాగా, ఆమె భర్త శాతవాహన పట్టణాభివృద్ధి సంస్థ (సుడా) మాజీ చైర్మన్. వారికి ఇందిరమ్మ ఇల్లు ఎలా ఇస్తారని ప్రజలు నిలదీశారు. మోర్తాడ్ మండలం ఓడ్యాడ్ గ్రామంలో అర్హుల జాబితాపై గ్రామస్తులు అభ్యంతరం తెలపటంతో అధికారులు సభను అర్ధాంతరంగా ముగించారు.

ఖమ్మంలో రసాభాస

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం గ్రామసభలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం లేదని ప్రజలు అధికారులను నిలదీశారు. కూసుమంచి గ్రామసభలో అనర్హులను జాబితాలో చేర్చారని ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో ని జల్లేపల్లి గ్రామంలో అర్హులకు పథకాలు అంద డం లేదని గ్రామస్తులు అధికారులను నిలదీశారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ పోలీస్ ఆధ్వర్యంలో సింగరేణి VTC ట్రైనింగ్ సెంటర్ గోదావరిఖని లో సైబర్ మోసాలపై చైతన్య పరిచేందుకు అవగాహన సదస్సు

**పెద్దపెల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మంతిని రఘు జనవరి 22 న్యూస్:** ఇటీవల సైబర్ నేరగాళ్ల చేతిలోఎక్కువ గా మోసపోతున్న Digital arrest, jumped deposit money, and Costapp, Bitcoin, Decathlon, Fraud West in, West ag%, బాధితులను వారిని అప్రమత్తం చేసేందుకు ఈ అవగాహన కార్యక్రమం కొద్ది నెలలుగా నమోదవుతున్న సైబర్ నేరాలను పరిశీలిస్తే బాధితుల్లో ఎక్కువగా డిజిటల్ అరెస్టు బాధితులు వుంటున్నారు. దాంతో వారిని చైతన్యపరచాలని ఉద్దేశ్యం తో సైబర్ అవగాహనా కార్యక్రమం లో భాగంగా శ్రీ గౌరవ డిజి షికా గోయల్ మేడమ్, రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటరమణ ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఈరోజు గోదావరిఖని సింగరేణి VTC ట్రైనింగ్ సెంటర్ లో డిజిటల్ అరెస్టు మరియు సైబర్ నేరాలపై అవగాహనా కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.... ముఖ్యంగా ప్రస్తుత కాలంలో ఎక్కువగా ప్రజలు మోసపోయి చాలా డబ్బులు పోగొట్టుకున్న డిజిటల్ అరెస్టు కు సంబంధించిన సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుంది ప్రజలు ఎలా మోసపోతున్నారు అనే దాని గురించి వారికి వివరించారు. అసలు డిజిటల్ అరెస్టు పోలీసు వారు చేయరు అని వివరించి మరియు ఒకవేళ అలాంటి డిజిటల్ అరెస్టు కాల్స్ వస్తే వాటికి ఎలా స్పందించాలి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలు వారికి వివరించడం జరిగింది. అంతే కాకుండా %ఎఎవతీ జతీఅవవ షషష. ఎఎవతీ-ఎతీఅవవ. స్త్రశీజ.ఱఅ%, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 ఇంపార్టెంట్స్ పై గురించి తెలిపారు. ఆన్లైన్ మోసాలపై అడ్డుకట్ట వేయుటకు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ వలన ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో, అన్ని అనర్థాలు కూడా జరుగుతున్నాయని, సెల్ ఫోన్ వినియోగం పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడం తో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తమ ఇంటికి వెళ్ళాక తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టూ ప్రక్కల వారికి, మీ గ్రామంలలో కూడా సైబర్ నేరాల గురించి వారు తెలుసుకున్నది వివరించి వారిని కూడా అప్రమత్తం చేయాలి అని చెప్పారు. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వెంటనే సైబర్ నేరాల గురించి 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ లేదా https://cybercrime.gov.in%/ ద్వారా ఫిర్యాదు చేయాలని వారికి కి సూచించారు.



- ప్రస్తుత నేరాల తీరు పై అవగాహన పెంచుకోవాలి. తెలియని సంబర్ల నుంచి పోన్ కాల్స్ వస్తే సమాచారం ఇవ్వొద్దు. ముఖ్యంగా వాట్సప్ వీడియో కాల్స్ కు అప్రమత్తంగా ఉండాలి. అత్యధిక లాభాలు వస్తాయనగానే అశపడొద్దు డిజిటల్ అరెస్టులకు భయపడొద్దు.
- క్రెడిట్/డెబిట్ కార్డ్ నంబర్లు, పాస్వర్డ్లు, %ూు% మొదలైన వ్యక్తిగత వివరాలను అందించడానికి మోసగాళ్లు బాధితులకు మాయ మాటలు చెప్తారు ఎవ్వరికి చెప్పకూడదు.
- సైబర్ మోసగాడు ఆన్లైన్ వెబ్ సైట్ షాపింగ్ చేయడానికి లాటరీని గెలుచుకున్నట్లు ఆశ చూపి ఖాతాలో డిపాజిట్ చేయడానికి పోస్ట్ డేటెడ్ చెక్ను అందజేస్తాడు. ముందుగా కొంత డబ్బులు డిపాసిట్ చేయడానికి ఒప్పించి మోసం చేస్తారు.
- సైబర్ నేరగాళ్ళు స్నేహితుడిగా లేదా బంధువులుగా నమ్మించడానికి నకిలీ ఖాతాలను సృష్టించి వాట్సాప్, పేస్ బుక్ కాల్స్ చేసి తరువాత వారిని ఏదో ఒక రూపంలో బెదిరించి డబ్బు లాక్కుంటారు.
- బ్యాంకులు, సంస్థలు, ఆధార్, %జూఖ్వఎ% మొదలైన వాటి నుండి కాల్ చేస్తున్నాం అని %ూు%లు, పాస్వర్డ్లు మొదలైన మీ సున్నితమైన ఆర్థిక వివరాలను అడుగుతారు సమాచారం ఎవ్వరికి ఇవ్వొద్దు గుర్తుంచుకొండి. బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలు మీ వినియోగదారు పేరు, పాస్వర్డ్ లేదా ఇతర బ్యాంక్ వివరాలను ఎప్పుడూ అడగవు.
- కొందరు ఫేస్ బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటున్నారు. తమ పిల్లలు కుటుంబ సభ్యుల వివరాలను, ఫొటోలను పేస్ బుక్ లో పెడుతుంటారు. ఇలాంటి వాటి నుంచీ నేరగాళ్లు సమాచారం సేకరిస్తున్నారు.
- మీకు తెలియకపోతే ఆన్లైన్లో షాపింగ్ చేయడం మానుకోండి
- తెలిసిన మరియు నమ్మదగిన వెబ్సైట్లను మాత్రమే సందర్శించండి
- తెలియని వెబ్ సైట్ ల నుండి డౌన్లోడ్ చేయడం లేదా తెలియని వెబ్ సైట్ నుండి లింక్ లను ఓపెన్ చేయడం మానుకోండి.
- ఫ్రీ వైఫైని ఉపయోగించడం మానుకోండి. సోషల్ మీడియా ఖాతాలను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండండి, ప్రైవేట్ మరియు వ్యక్తిగత సమాచారాన్ని పబ్లిక్గా ఆన్లైన్లో భాగస్వామ్యం చేయవద్దు.( ఫోన్ నంబర్బీ DoB, చిరునామా మొదలైనవి,)
- మీరు మీ కంప్యూటర్ను ఉపయోగించనప్పుడు దాన్ని లాగ్ అవుట్ చేయాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి. మీ మొబైల్ని యాక్సెస్ చేయడానికి ఎల్లప్పుడూ లాక్/పిన్/పాస్వర్డ్/వేలిముద్రను కలిగి ఉండండి.
- ఏవైనా సందేహాలు ఉంటే, మీ ఆన్లైన్ కార్యకలాపాలలో మీకు సహాయం చేయడానికి మరియు సమాచారం ఇవ్వడానికి ఎల్లప్పుడూ మీకు నమ్మిన వ్యక్తులకు మాత్రమే మీ పూర్తి వ్యక్తి గత సమాచారం ఇవ్వండి.
- ఈ కార్యక్రమంలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ SHO డీఎస్పీ యం.వెంకటరమణ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, మరియు ట్రైనింగ్ సెంటర్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



# సింధు నిష్క్రమణ

## ఇండోనేషియా ఓపెన్

జకర్తా: ఇండోనేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో రెండో రోజు భారత్‌కు నిరాశజనక ఫలితాలు వచ్చాయి. పీవీ సింధు, కిరణ్ జార్జి, ప్రియాన్షు రజావత్ వంటి స్టార్ షట్లర్లు తొలి రౌండ్‌లోనే ఇంటిబాట పట్టారు. మహిళల సింగిల్స్‌లో సింధు 20-22, 12-21తో తుయ్ లిన్హ్ (వియత్నాం) చేతిలో ఓటమిపాలైంది. పురుషుల సింగిల్స్‌లో రజావత్ 14-21తో నరోక (జపాన్) చేతిలో ఓడగా జియోన్ జిన్ (దక్షిణ కొరియా) 21-12, 21-10తో కిరణ్‌ను ఇంటికి పంపించాడు. లక్ష్యసేన్.. 21-9, 21-14తో ఒబయాషి (జపాన్)పై గెలిచాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీషా క్రాస్టో-ధృవ్ కపిల.. 21-18, 21-14తో అద్నాన్ మౌలానా-సారి జమిల్ (మలేషియా) జంటపై గెలిచి ప్రిక్వార్టర్స్‌కు చేరారు.



# సెమీస్‌కు సిన్నర్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా ఓపెన్‌లో డిఫెండింగ్ చాంపియన్ యానిక్ సిన్నర్ సెమీఫైనల్స్ చేరాడు. రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్స్‌లో ఈ ఇటలీ కుర్రాడు.. 6-3, 6-2, 6-1తో ఆస్ట్రేలియాకు చెందిన అలెక్స్ డి మినార్‌పై అలవోకగా గెలిచాడు. మరో మ్యాచ్‌లో అమెరికా యువ సంచలనం బెన్ షెల్టన్.. 6-4, 7-5, 4-6, 7-6 (7/4)తో లొరెంజజో(ఇటలీ)ని ఓడిం చి ఈ టోర్నీలో తొలిసారి సెమీస్‌కు అర్హత సాధించాడు. సెమీస్ పోరులో షెల్టన్.. సిన్నర్‌తో తలపడనున్నాడు.

**స్వియాటెక్.. తగ్గేదేలే!**

మహిళల సింగిల్స్‌లో పోలండ్ అమ్మాయి ఇగా స్వియాటెక్.. ఈ టోర్నీలో తన ఆధిపత్యాన్ని విజయవంతంగా కొనసాగిస్తోంది. క్వార్టర్స్ పోరులో స్వియాటెక్ 6-1, 6-2తో ఎమ్మా నవర్రో (యూఎస్‌ఏ)ను చిత్తుచేసింది.మరో మ్యాచ్‌లో 19వ సీడ్ మాడిసన్ కీస్ 3-6, 6-3, 6-4తో ఎలీనా స్వితోలినా(ఉక్రెయిన్)ను ఓడించి సెమీస్ చేరింది. సెమీస్‌లో స్వియాటెక్, కీస్ అమీతుమీ తేల్చుకోనున్నారు.

## ‘ఫెరారీ’ కారులో జోరుగా...

### అభిమానులకు హామిల్టన్ అభివాదం



ఫియోరానో మోడినీస్ (ఇటలీ): ఫార్ములావన్ దిగ్గజాలలో ఒకరిగా గుర్తింపు పొందిన లూయిస్ హామిల్టన్ 40 ఏళ్ల వయసులో కొత్త జట్టు ‘ఫెరారీ’ తరఫున తన సత్తాను పరీక్షించుకునేందుకు సిద్ధమయ్యాడు. 2025 సీజన్ కోసం ఫెరారీ జట్టుతో చేరిన హామిల్టన్ బుధవారం తొలిసారి ఆ టీమ్ ఎఫ్1 కారుతో డ్రైవింగ్ చేశాడు. టీమ్ ట్రాక్ ఫియోరానో వద్ద ఫెరారీ లోగో ఉన్న హెల్మెట్ ధరించి ఎస్ఎఫ్%-%23 కారుతో దూసుకెళ్లిన అతను పెద్ద సంఖ్యలో హాజరైన అభిమానులకు అభివాదం చేశాడు. హామిల్టన్ కోసమే ఇటాలియన్ ఫ్యాన్స్ సమీపంలోనే బ్రిడ్జ్ వద్ద ఎదురు చూస్తూ కనిపించారు. ఎఫ్1లో 12 ఏళ్ల పాటు మెర్సిడెస్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన హామిల్టన్ ఆ జట్టు తరఫున ఆరుసార్లు ప్రపంచ చాంపియన్‌గా నిలిచాడు. అంతకుముందు మెక్‌లారెన్ టీమ్ తరఫున కూడా మరో ప్రపంచ టైటిల్ నెగ్గిన అతను మొత్తం ఏడుసార్లు విశ్వవిజేతగా నిలిచి మైకేల్ షుమాకర్‌తో సమంగా నిలిచాడు. ‘ఫెరారీ తరఫున బరిలో దిగేందుకు నేను ఎప్పటి నుంచో కోరుకున్నాను. అలాంటి అవకాశం వస్తుందని కొంత కాలం వరకు కూడా ఊహించలేదు. కానీ ఇప్పుడు నా కల నిజమైంది. నా కెరీర్‌లో ఎన్నో ఘనతలు సాధించాను. ఇప్పుడు ఈ టీమ్ తరఫున ఆడటం మరింత ఆనందాన్నిస్తోంది’ అని హామిల్టన్ వ్యాఖ్యానించాడు. 2025 ఫార్ములావన్ సీజన్ మార్చి 16న మెల్‌బోర్న్‌లో జరిగే ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రితో మొదలవుతుంది.

# అభిషేక్ విధ్వంసం

## ఇంగ్లండ్‌పై భారత్ ఘన విజయం

## రాణించిన అర్ష్‌దీప్, వరుణ్



కోల్‌కతా : స్వదేశంలో ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను యంగ్ ఇండియా ఘన విజయంతో ఆరంభించింది. ఈడెన్ గార్డెన్ వేదికగా బుధవారం ఆ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో గెలిచి సిరీస్‌లో బోణీ కొట్టింది. బ్యాటింగ్ ప్యారడైజ్‌గా పిలిచే ఈడెన్ గార్డెన్‌లో విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ (34 బంతుల్లో 79, 5 ఫోర్లు, 8 సిక్సర్లు) ఇంగ్లీష్ బౌలర్లపై పిడుగులా విరుచుకుపడటంతో టీమ్ఇండియా భారీ విజయం సాధించింది. తొలుత భారత బౌలర్లు కట్టడి చేయడంతో టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. నిర్ణీత ఓవర్లలో 132 పరుగులకే పరిమితమైంది. ఆ జట్టులో సారథి జోస్ బట్లర్ (44 బంతుల్లో 68, 8 ఫోర్లు, 2 సిక్సర్లు) మినహా మిగిలినవారంతా విఫలమయ్యారు. అనంతరం లక్ష్యాన్ని భారత్.. 12.5 ఓవర్లలోనే ఊదేసింది. అభిషేక్‌తో పాటు సంజూ శాంసన్ (20 బంతుల్లో 26, 4 ఫోర్లు, 1 సిక్స్), తిలక్ వర్మ (19 నాటౌట్) రాణించారు. వరుణ్‌కు ‘మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్’ దక్కింది.

**బట్లర్ ఒక్కడే**

టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన ఇంగ్లండ్‌ను ఆరంభ ఓవర్లలో అర్ష్‌దీప్ దెబ్బతీస్తే మధ్య ఓవర్లలో వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్.. ఇంగ్లీష్ బ్యాటర్ల పనిపట్టారు. అర్ష్‌దీప్ వేసిన తొలి ఓవర్లో మూడో బంతికే సాల్ట్.. శాంసన్‌కు క్యాచ్ ఇచ్చి డకౌట్ అయ్యాడు. తన రెండో ఓవర్లో అర్ష్‌దీప్.. బెన్ డకెట్ (4)నూ ఔట్ చేయడంతో ఇంగ్లండ్ ఓపెనర్లను కోల్పోయింది. ఆ తర్వాత సారథి జోస్ బట్లర్, హ్యారీ బ్రూక్ (17) మూడో వికెట్‌కు 48 పరుగులు జోడించి ఇన్నింగ్స్‌ను నిలబెట్టే యత్నం చేశారు. అయితే చక్రవర్తి.. ఒకే ఓవర్లో బ్రూక్, ప్రమాదకర లివింగ్‌స్టోన్‌ను ఔట్ చేయడంతో పర్యాటక జట్టు కోలుకోలేకపోయింది. బెథెల్ (7), ఓవర్టన్ (2) సైతం క్రీజులో నిలవలేకపోయారు. 34 బంతుల్లో అర్ధశతకం పూర్తిచేసిన బట్లర్‌ను చక్రవర్తి 17వ ఓవర్లో పెవిలియన్‌కు పంపడంతో ఇంగ్లండ్ తక్కువ స్కోరుకే పరిమితమైంది.

**అభిషేక్.. బాదుడే బాదుడు**

స్వల్ప ఛేదనను భారత్ దూకుడుగా ఆరంభించింది. జోఫ్రా ఆర్చర్ తొలి ఓవర్లో ఒక్క పరుగే రాబట్టిన ఓపెనర్ శాంసన్.. అట్కిన్సన్ రెండో ఓవర్లో 4, 4, 6, 4, 4 తో 22 పరుగులు పిండుకున్నాడు. ఆర్చర్ మూడో ఓవర్లో అభిషేక్ 4,6 బాదాడు. అతడే వేసిన 5వ ఓవర్లో మూడు బంతుల వ్యవధిలోనే శాంసన్, సూర్యకుమార్ నిష్క్రమించారు. ఈ ఇద్దరూ నిష్క్రమించినా అభిషేక్.. ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. రషీద్ 8వ ఓవర్లో 4తో పాటు డీప్‌మిడ్ వికెట్, లాంగాన్ మీదుగా రెండు భారీ సిక్సర్లు బాదాడు. 20 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తిచేసిన అతడు ఆ తర్వాత మరింత జోరు పెంచాడు. అట్కిన్సన్ 11వ ఓవర్లో 6, 4 సాధించిన అతడు.. ఆ తర్వాత మరో రెండు భారీ సిక్సర్లు బాది భారత్‌కు విజయానికి చేరువ చేశాడు. ఆఖర్లో అతడు ఔట్ అయినా తిలక్ వర్మ లాంఛనాన్ని పూర్తిచేశాడు.

**అర్ష్‌దీప్‌ఏ1**

టీ20లలో అర్ష్‌దీప్ భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డులకెక్కాడు. మ్యాచ్‌లో బెన్ డకెట్ వికెట్ అతడి టీ20 కెరీర్‌లో 97వది. ఈ క్రమంలో అతడు యుజ్వేంద్ర చాహల్ (96) రికార్డును అధిగమించాడు. చాహల్ 80 ఇన్నింగ్స్‌లలో 96 వికెట్లు సాధిస్తే.. అర్ష్‌దీప్ 61 ఇన్నింగ్స్‌లోనే ఈ ఘనత అందుకున్నాడు.

**సంక్షిప్త స్కోర్లు:**

**ఇంగ్లండ్:** 20 ఓవర్లలో 132 ఆలౌట్ (బట్లర్ 68, బ్రూక్ 17, వరుణ్ 3/23, అర్ష్‌దీప్ 2/17)

**భారత్:** 12.5 ఓవర్లలో 133/3 (అభిషేక్ 79, శాంసన్ 26, ఆర్చర్ 2/21, రషీద్ 1/27)

## నితీశ కుమార్ కళ్లు చెదిరే క్యాచ్.. జోస్ బట్లర్! వీడియో వైరల్

ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టీ20లో టీమిండియా యువ సంచలనం నితీశ్ కుమార్ రెడ్డి సంచలన క్యాచ్‌తో మెరిశాడు. నితీశ్ అద్భుతమైన క్యాచ్‌తో ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌ను పెవిలియన్‌కు పంపాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్ 17 ఓవర్ వేసిన మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో తొలి బంతిని బట్లర్ సిక్సర్‌గా మలిచాడు. ఆ తర్వాత వెంటనే రెండో బంతిని వరుణ్.. బట్లర్‌కు షార్ట్-పిచ్డ్ డెలివరీ సంధిచాడు. ఆ బంతిని కూడా లెడ్ సైడ్ దిశగా బట్లర్ మరో భారీ షాట్‌కు ప్రయత్నించాడు. అయితే షాట్ సరిగ్గా కనక్ట్ కాకపోవడంతో బంతి డీప్ స్క్వేర్ లెగ్ దిశగా గాల్లోకి లేచింది. ఈ క్రమంలో డీప్ స్క్వేర్ లెగ్‌లో ఉన్న నితీష్ కుమార్ రెడ్డి డైవ్ చేస్తూ స్టన్నింగ్ క్యాచ్‌ను అందుకున్నాడు. దీంతో బట్లర్(68) నిరాశతో పెవిలియన్‌కు చేరాడు. ఈ మ్యాచ్‌లో నితీశ్ మొత్తంగా రెండు క్యాచ్‌లను అందుకున్నాడు. నితీశ్ డైవింగ్ క్యాచ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన భారత బౌలర్ల దాటికి కేవలం 132 పరుగులకే ఆలౌటైంది. భారత బౌలర్లలో వరుణ్? చక్రవర్తి మూడు వికెట్లు పడగొట్టగా.. అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, హార్దిక్ పాండ్యా తలా రెండు వికెట్లు సాధించారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో కెప్టెన్ జోస్ బట్లర్(44 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68 పరుగులు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.